


VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 25 విశాఖపట్నం, 29 అక్టోబరు 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.



## ఉప రాష్ట్రపతి చేతులమీదుగా
## ఆంధ్ర వైద్య కళాశాల పైలాన్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఆంధ్రా వైద్య కళాశాలకు చేరుకొని ముందుగా మొక్కలు నాటారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించారు. జిల్లా లో శనివారం నిర్వహించిన ఆంధ్రా వైద్య కళాశాల శత దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు రాష్ట్ర గవర్నర్ యస్. అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. వైద్యుల విరాళాలతో 20 కోట్ల రూపాయలతో నిర్మించనున్న క్లినికల్ అండ్ బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఆంధ్రా వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన కళాశాల ఏర్పాటైన నాటి నుండి నేటి వరకు ఉన్న పరిస్థితుల ఛాయా చిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫోటో సెషన్ లో పాల్గొన్నారు.

ఈ పర్యటన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్ నాథ్, జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి

(మిగతా 2లో)

## 'అమ్మో.. ఫ్లై ఓవర్'

ఆ మలుపు సరాసరి యమలోకానికి ప్రధాన రహదారే!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో.. అది సిటీ నడిమధ్యలో ఉన్న ఏకైక ఫ్లై ఓవర్.! సిటీ నుంచి రైల్వే స్టేషన్, గాజువాక వైపు వెళ్లేందుకు.. అదే ప్రధాన రహదారి. కేవలం రెండున్నర కిలోమీటర్లే అయినప్పటికీ..

(మిగతా 2లో)

## మూకుమ్మడి దాడిలో గాయపడ్డ బస్సు డ్రైవర్ బీఆర్ సింగ్

### 'నేను బతుకుతానని అనుకోలేదు'



విజయవాడ: అడ్డు తప్పుకోవాలని బస్సు హారన్ మోగించినందుకు తనపై 14 మంది విచక్షణారహితంగా దాడి చేశారని నెల్లూరు జిల్లా కావలిలో మూకుమ్మడి దాడిలో తీవ్రంగా గాయపడిన బస్సు డ్రైవర్ బి.ఆర్.సింగ్ కన్నీటి పర్యంతమయ్యారు. కావలి ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం విజయవాడ చేరుకున్న ఆయన మీడియాతో మాట్లాడారు.

"రెండు వాహనాల్లో కావలి శివారు ప్రాంతం వరకు బస్సును ఫాలో అయిన 14 మంది ఒక్కసారిగా దాడికి దిగారు. కాళ్లతో తన్నుతూ, పిడిగుద్దులు

(మిగతా 2లో)

## బీ ఫార్మసీ, ఫార్మ్-డీ కోర్సుల అడ్మిషన్ షెడ్యూల్‌ను అతిత్వరలో సాంకేతిక విద్యాశాఖ



అమరావతి, : ఫార్మసీ కళాశాలల అనుమతి పొడిగింపునకు ప్రభుత్వం అంగీకరించినందున రాష్ట్రంలోని బీ ఫార్మసీ, ఫార్మ్-డీ కోర్సుల అడ్మిషన్ షెడ్యూల్‌ను అతిత్వరలో విడుదల చేయనున్నామని, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

ఎంపీసీ అభ్యర్థులకు తొలుత 5 రోజులు అడ్మిషన్ల ప్రక్రియ నిర్వహిస్తామని, ఎంపీసీ అభ్యర్థులకు సీట్ల కేటాయింపు జరిగిన వెంటనే బైపీసీ విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. బీఫార్మసీ, ఫార్మ్-డీ కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన అన్ని ధృవీకరణ పత్రాలతో సిద్ధంగా ఉండాలని కన్వీనర్ వివరించారు. షెడ్యూలు విడుదల అయిన తరువాత ప్రక్రియ వేగంగా ముగుస్తుందని తెలిపారు.

## రాష్ట్రపతిని కలిసిన ప్రముఖ యోగా గురువు డాక్టర్ అనిల్ జైన్



ప్రఖ్యాత యోగా గురువు డాక్టర్ అనిల్ జైన్ భారత్ (భారతదేశం) అధ్యక్షురాలు శ్రీమతితో సమావేశమయ్యారు. ద్రౌపది ముర్ము, రాష్ట్రపతి భవన్‌లోవిశిష్ట యోగా గురువు డాక్టర్ అనిల్ జైన్ గౌరవనీయులైన భారత్ అధ్యక్షురాలు శ్రీమతితో సమావేశమయ్యారు.

న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ద్రౌపది ముర్ము. ఈ సమావేశం అర్థవంతమైన చర్చలు మరియు సాంస్కృతిక మార్పిడి యొక్క సంజ్ఞతో గుర్తించబడింది.

ఒక సమావేశంలో, డాక్టర్ జైన్ ప్రెసిడెంట్ ముర్ముకి కృష్ణుడి ఆకర్షణీయమైన చిత్రపటాన్ని బహూకరించారు. తరువాతి సంభాషణ ఆరోగ్యం యొక్క ముఖ్యమైన అంశాల చుట్టూ తిరుగుతుంది, ప్రత్యేకంగా యోగా మరియు ప్రకృతివైద్యం యొక్క తీవ్ర ప్రభావం, అలాగే దేశాభివృద్ధికి గిరిజన సంఘాలు చేసిన విశేషమైన సహకారం.

అధ్యక్షుడు ముర్ము, ప్రకృతి పరిరక్షణలో గిరిజన సంఘాల కీలక పాత్రను నొక్కిచెబుతూ, "గిరిజన సంఘాలు జల్ (నీరు), జంగిల్ (అడవులు), మరియు జామిన్ (భూమి) యొక్క నిజమైన సంరక్షకులు అని పేర్కొన్నారు. సహజ మూలికలను ఉపయోగించడం మరియు ప్రకృతితో సామరస్యంగా ఉండిపోయింది."

డాక్టర్ జైన్ తన రాబోయే పుస్తకాన్ని "హీలింగ్ విత్ నేచర్"ని పరిచయం చేయడానికి అవకాశాన్ని ఉపయోగించుకున్నాడు. ఈ పుస్తకం, దాని వినూత్న విధానంతో, సాంప్రదాయ ఔషధాలపై ఆధారపడకుండా సహజ మార్గాల ద్వారా వ్యాధులను నయం చేయడంపై వ్యక్తులకు మార్గనిర్దేశం చేస్తుంది. ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము పుస్తక ప్రచురణకు తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు, డాక్టర్ జైన్ యొక్క గొప్ప మిషన్ మరియు సమాజానికి, ముఖ్యంగా వెనుకబడిన వారికి సేవ చేయడంలో అతని అంకితభావాన్ని ప్రశంసించారు.

యోగా మరియు నేచురోపతిలో ప్రముఖ నిపుణుడు డాక్టర్ అనిల్ జైన్ పండ్లు, కూరగాయలు, పచ్చి గడ్డి మరియు గోధుమ గడ్డి ద్వారా అనేక రుగ్మతలకు చికిత్స చేయడం ద్వారా అదృష్టవంతుల బాధలను తగ్గించడానికి తన జీవితాన్ని అంకితం చేశారు. అతని విస్తృతమైన పరిశోధన మరియు అనుభవం ప్రత్యేకమైన సహజ నివారణల అభివృద్ధికి దారితీసింది. కరుణతో నడిచే అతను ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉచిత చికిత్సను అందజేస్తాడు, దాతృత్వం పట్ల

(మిగతా 2లో)

## ఐరాసలో భారత్ ఓటింగ్‌కి దూరం : ప్రియాంక దిగ్భ్రాంతి



**న్యూఢిల్లీ:** పాలస్తీనా- ఇజ్రాయెల్ వివాదంలో మానవతా సంధికి ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చింది. 'పౌరుల రక్షణ, చట్ట పరమైన, మానవతా బాధ్యతలను సమర్థించడం' అనే పేరుతో జోర్డాన్ రూపొందించిన తీర్మానంపై ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో శుక్రవారం జరిగిన ఓటింగ్‌కి భారత్ దూరంగా ఉంది. జోర్డాన్ తీర్మానానికి భారత్ దూరం కావడం పట్ల కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'గాజాలో కాల్పుల విరమణ కోసం మన దేశం ఓటింగ్‌కి దూరంగా ఉన్నందుకు నేను ఆశ్చర్యపోయాను. భారత్ ఓటు వేయనందుకు సిగ్గుపడుతున్నాను. మన దేశం అహింస, సత్యం సూత్రాలపై స్థాపించబడింది. ఈ సూత్రాలపై నిలబడే మన స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను అర్పించారు. ఈ సూత్రాలే మన జాతీయతను నిర్వచించే రాజ్యాంగానికి ఆధారం. ఓరకంగా అంతర్జాతీయ సమాజంలో సభ్యునిగా దాని చర్యలకు మార్గనిర్దేశం చేసిన భారతదేశం యొక్క నైతిక ధైర్యానికి వారు ప్రాతినిధ్యం వహిస్తారు. అలాంటిది.. గాజాలో ఆహారం, నీరు, వైద్య సామాగ్రి, కమ్యూనికేషన్, విద్యుత్తు లేక లక్షలాది ప్రజలు అల్లాడిపోతున్నారు. మహిళలు, పిల్లలు హత్యకు గురవుతున్నారు. మానవీయ కోణంలో ఆలోచించి

(మిగతా 2లో)

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా జరపాలని జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర విభజన తర్వాత తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదు. రాష్ట్ర విభజన అమల్లోకి వచ్చిన అపాయింట్ డే అయిన జూన్ 2 ను రాష్ట్ర అవతరణ దినోత్సవం కాకుండా నవ నిర్మాణ దీక్ష చేపట్టేవారు. రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా విజయవాడ బెంజి సర్కిల్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం నవ నిర్మాణ దీక్షలు చేపట్టింది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. తెలంగాణ ఏపీలో కలవక ముందు ఉన్నప్పటి అవతరణ దినోత్సవం రోజు.. నవంబర్ ఒకటో తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

**సీఎంవో, రాజ్ భవన్‌తో పాటు అన్ని జిల్లాల్లో అవతరణ ఉత్సవాలు..**

నవంబర్ ఒకటో తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరపాలని జగన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ఉత్సవంగా అత్యంత వైభవంగా జరపాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. దీనికి సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లకు, ఎస్పీలకు సాధారణ పరిపాలన శాఖ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉత్సవాల్లో పాల్గొనున్నారు. రాజ్ భవన్‌లో జరిగే వేడుకల్లో గవర్నర్ పాల్గొననున్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం రోజున ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి జగన్ జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు

(మిగతా 2లో)

## మొదకొండమ్మ తల్లి కి 26 లక్షల రూపాయలు బంగారు ఆభరణాలు





**పాడేరు, (విశాఖ సమాచారమ్):** శ్రీ శ్రీ మొదకొండమ్మ తల్లి దయవల్లనే తాను ఈ స్థితిలో ఉన్నాను తల్లి ఆశీర్వదించారు నన్ను ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మంచి చేకూర్చాలని ఆ మొదకొండమ్మ తల్లి వేడుకున్నాను అని ఎల్లప్పుడూ చల్లని తల్లి దీవెనలు మాకు మా కుటుంబానికి,గిరిజన ప్రజలకు తల్లి దీవెనలు ఉంటాయి అని నేను నమ్ముతున్నాను అని బీజేపీ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కొత్తపల్లి గీత అన్నారు,ఆమె శనివారం ఉదయం 11.44 గంటలకు పాడేరు మొదకొండమ్మ ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆమెకు స్థానిక బీజేపీ నాయకులు,మహిళలు ఘనస్వాగతం పలికారు, ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు పార్లమెంట్ కన్వీనర్ మాజీ అరకు ఎంపీ శ్రీ కొత్తపల్లి గీత పాడేరులో ఉన్న మోదకొండమ్మ తల్లి కి 26 లక్షల రూపాయలు విలువైన బంగారు ఆభరణాలు వస్తువులు మొదకొండమ్మ తల్లి కి నగలు సమర్పించారు,ఆమె సతీసమేతంగా కుంటుంబ సభ్యులు తో వచ్చి ఆలయ కమిటి చైర్మన్ పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆమె భర్త నరసింగరావు, సింహాచలం నైయుడు బీజేపీ జిల్లా ఇంచార్జి పెనుమత్స పరున రామరాజు సమక్షంలో మొదకొండమ్మ తల్లి కి బంగారు ఆభరణాలు సమర్పించారు , ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను అరకు ఎంపీ గా ఉన్నప్పుడు కుడా శ్రీ మొదకొండమ్మ తల్లి అసిస్సులు తీసుకున్నాను, ఆదే విధంగా నేడు ఆమెకు మ్రొక్కుబడిగా బంగారు అభరణాలు నేడు అలంకరించనున్నాను అని తెలిపారు,శ్రీ మొదకొండమ్మ తల్లి ఎప్పుడూ గిరిజన ప్రాంతాల్లో ఉన్న వారి అందరికి ఆమె అసిస్సులు ఉండాలని కోరుతున్నాను అని ఆమె తెలిపారు, ఈ సందర్భంగా మొదకొండమ్మ తల్లి కి నగలు సమర్పించిన కొత్తపల్లి గీత ,ఆమె భర్త, కుమారుడు,

(మిగతా 2లో)

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను బోధించే రామాయణ మహా కావ్యాన్ని లిఖించి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఇతర అధికారులు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలను వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి గారు బోయవాడిగా పుట్టి, వేటగాడిగా తన జీవితాన్ని ప్రారంభించి, ప్రపంచంలోనే మొట్టమొదటి ఇతిహాసం అయిన రామాయణాన్ని రచించి, ఆదికవిగా పరివర్తనం చెందిన మహర్షి వాల్మీకి జీవిత చరిత్రను గుర్తు చేసుకుంటూ పట్టుదల, కఠోర దీక్షతో ఏదయినా సాధించగలమని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణరావు, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా., స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఏ.అర్ ఇన్స్పెక్టర్ సతీష్, కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ తాతారావు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణయ్య, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పన్న పాల్గొన్నారు.

## బాధితులకులక్ష నలభై వేల ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన మంత్రి అమర్నాథ్.



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఇటీవల ఆక్సిడెంట్ కి గురయ్యి కీళ్ల ఆపరేషన్ చేయించుకున్న అనకాపల్లి గవరపాలెం రజక కాలనీ ప్రాంతం నిరుపేద కుటుంబానికి చెందిన బాదంపూడి నూకప్పారావు అనే వ్యక్తి కి ఆర్థికంగా సహాయపడాలనే ఆలోచన తో రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ చొరవ తీసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 1,40,000 (లక్ష నలభై వేలు ) రూపాయిలు మంజూరు చేయించి ఆ చెక్కు ని అతని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నూకప్పారావు సీఎం జగన్మోహనరెడ్డి కి, మంత్రి అమర్నాథ్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ ఆళ్ల నాగేశ్వర్రావు లు పాల్గొన్నారు.

# భారత ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కు శనివారం ఉదయం ఐ.ఎన్.ఎస్ డేగాలో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి మరియు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా ఇన్ చార్జి మంత్రి విడదల రజని పుష్పగుచ్ఛాలను అందజేసి ఘన స్వాగతం పలికారు. ఆంధ్రా వైద్య కళాశాల శతాబ్ది వేడుకలకు ఉప రాష్ట్రపతి ముఖ్య అతిధిగా హాజరవుతున్న సంగతి విదితమే. అందులో భాగంగా శనివారం ఉదయం ప్రత్యేక విమానంలో ఐ.ఎన్.ఎస్ డేగాకు చేరుకున్న ఉప రాష్ట్రపతికి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జి.సుబద్ర, రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్. నరసింహ రావు, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, పోలీస్ కమీషనర్ ఎ.రవిశంకర్, జి.వి.ఎం.సి కమీషనర్ సిఎం. సాయి కాంత్ వర్మ , ఉప రాష్ట్రపతికి పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం తూర్పు నావికాదళ అధికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైనికుల గౌరవ వందనాన్ని ఉప రాష్ట్రపతి స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, వి.ఎం.ఆర్.డి.ఎ సెక్రటరీ డి.కీర్తి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 30న ఉత్తరాంధ్ర ప్రజా పార్టీ ధర్నా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు గాంధీ విగ్రహం, జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట విశాఖపట్నంలో ధర్నా. కార్యక్రమం. నిర్వహించా లని ఉత్తరాంధ్ర పార్టీ అధ్యక్షుడు మెట్ట రామారావు ,ఇతర సీనియర్ నాయకులు పాల్గొనే అవకాశం ఉందని పార్టీ ప్రధాన కార్యదర్శి ఎద్దు శ్రీలక్ష్మి, పార్టీ ప్రధాన సలహాదారు గణగళ్ల ఆనంద్ మీడియా కు వివరించారు, తెలంగాణ ప్రభుత్వము అక్కడ 26 బిసి, కులాల వారిని వెనకబడిన వర్గాల జాబితా నుంచి తొలగించడం ద్వారా, వారి కుటుంబాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, బీద కుటుంబాలకు చెందిన 26 వెనకబడిన తరగతుల సంక్షేమ ని కి తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ,ఉత్తరాంధ్ర పార్టీ ఆవేదన వ్యక్తంచేశారు, తెలంగాణలో అన్యాయానికి గురవుతున్నా వెనకబడిన తరగతుల వారికి మద్దత్తు గా ఈ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఉత్తరాంధ్ర మేధావులు సంఘీభావం తెలియజేస్తూ పెద్దా ఎత్తున తరలి రావాలని కోరారు.



## సత్యనారాయణ మూర్తి ఆలయానికి 35 వేల విలువైన ఫ్యాన్లు అందజేసిన భక్తుడు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని ప్రసిద్ధి చెందిన సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ మూర్తి దేవస్థానం కు కొండ కొప్పాక శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ గౌరవ అధ్యక్షుడు బత్తిన శ్రీనివాసరావు భక్తుల సౌకర్యార్థం 35వేల విలువ గల ఫ్యాన్లను దేవస్థానం కు విరాళంగా అందజేశారు. ఆలయ చైర్మన్ కేఎం నాయుడు చేతుల మీదగా అంద చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నాయుడు విరాల దాత శ్రీనివాసరావును శాలువ తో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆదివారం 29-10-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వయుజ మాసం

పంచాంగం

తిథి : బ. పాడ్యమి రా. 01.29
నక్షత్రం : అశ్వని ఉ. 06.57
వర్జ్యం : తె. 04.15 ల 05.48

## ఉత్సాహంగా సైకిల్ ర్యాలీ



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** విజయనగరం ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా శనివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ జంక్షన్ నుంచి ఆర్టిసి కాంప్లెక్స్, బాలాజీ జంక్షన్, కోట, మూడు లాంతర్లు, గంటస్థంభం మీదుగా రాజీవ్ క్రీడా మైదానం వరకు ఈ ర్యాలీ జరిగింది. ర్యాలీని కలెక్టరేట్ వద్ద సెట్విజ్ సిఇఓ రామ్ గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడా పోటీల్లో భాగంగా ఐదు కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు పదిమందికి ప్రోత్సాహక బహుమతులు కూడా అందిస్తామని, వీటిలో ఐదు ప్రోత్సాహక బహుమతులను బాలికలకు కేటాయించామని తెలిపారు. ఈ పోటీలో బాలబాలికలు, యువకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రిజిస్ట్రార్‌ను అభినందించిన యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వ విద్యాలయం రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ని మాజీ రాజ్యసభ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అభినందించారు. ఈ రోజు రిజిస్ట్రార్‌ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల అంబేద్కర్ విజన్‌పై పుస్తకాన్ని రచించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ రిజిస్ట్రార్‌కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని ఆచార్య లక్ష్మీ ప్రసాద్‌కి రిజిస్ట్రార్ ఎం.జేమ్స్ స్టీఫెన్ బహూకరించారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

### ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా ఆంధ్ర వైద్య కళాశాల పైలాన్ ఆవిష్కరణ

విడదల రజని, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ అధ్యక్షులు జె. సుభద్ర, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహరావు, సియం రమేష్, పార్లమెంటు సభ్యులు బి.వి. సత్యవతి, ఎం.వి.వి. సత్యనారాయణ, వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ జె. నివాస్, జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, సెంటినరీ సెలబ్రేషన్స్ కమిటీ అధ్యక్షులు డా. టి. రవి రాజు, ఎ.ఎం.సి కళాశాల ప్రిన్సిపాల్ డా.బుచ్చిరాజు, కెజిహెచ్ సూపరింటెండెంట్ డా. పి.అశోక్ కుమార్, పలువురు జిల్లా వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

### 'అమ్మో ఫ్లై ఓవర్'

సిగ్నల్స్ బెడద లేకుండా నేరుగా వెళ్లేందుకు ఆ ఫ్లై ఓవర్‌ను వాహనదారులు వినియోగిస్తూ ఉంటారు. అయితే.. ఆ ఫ్లైఓవరే ప్రాణాలు తీస్తోంది. నిత్యం ఫ్లైఓవర్‌పై రక్తం ఏరులై పారుతోంది. ఒకవైపు వాహనాల హై-స్పీడ్‌తో పాటు నియంత్రణ లేమి.. మరోవైపు ఫ్లైఓవర్ ఇంజనీరింగ్‌లో డిఫాల్ట్ కూడా ప్రమాదాలకు కారణం అవుతుంది.

విశాఖలో వాహనాల రద్దీ.. ప్రయాణికులు సత్వరమే గమ్యస్థానాలకు చేరుకునేలా.. గాజువాక రైల్వే స్టేషన్ నుంచి సిటీలోకి.. సిరిపురం, ఆశలమెట్ట, సిటీ నుంచి రైల్వే స్టేషన్ గాజువాక వైపు వెళ్లేందుకు తెలుగు తల్లి ఫ్లైఓవర్‌ను నిర్మించారు. దాదాపు తొమ్మిదేళ్ల క్రితం ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి ఈ ఫ్లైఓవర్‌పై.. రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఓ రోడ్డు ప్రమాదం ఇద్దరి యువకుల ప్రాణాలు బలిగొంటే.. మరో యువకుడిని ఆసుపత్రి పాలయ్యేలా చేసింది. దీంతో ఈ ఫ్లైఓవర్ మరోసారి వార్తల్లోకి ఎక్కింది.

తాజాగా విశాఖ తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైస్పీడ్‌లో బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతులు శ్యామ్, హర్షగా గుర్తించారు. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి రాజుగా గుర్తించారు పోలీసులు. ఘటనా స్థలంలో పూర్తిగా భయానక దృశ్యాలు కనిపించాయి. పల్సర్ బైక్ శకలాలు 300 మీటర్ల వరకు ఎగిరిపడ్డాయి. డివైడర్‌పై ఉన్న మూడు పూలకుండీలు ధ్వంసం అయ్యాయి. అక్కడ బీతావహ పరిస్థితిని చూస్తే బైక్ స్పీడ్ దాదాపుగా వందకు పైనే ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. అందరూ ఒకే కుటుంబానికి చెందినవారు కావడంతో తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు.

**2.5 కిలోమీటర్ల ఫ్లై-ఓవర్‌పై..**

విశాఖ తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై ప్రమాదాల తీవ్రత కొనసాగుతోంది. 2.5 కిలోమీటర్ల ఫ్లైఓవర్‌పై తరచూ ప్రమాదాలు సంభవిస్తూనే ఉన్నాయి. అన్నీ కూడా తీవ్రమైన ప్రమాదాలు.. ఓసారి కారు అదుపుతప్పి ముందున్న బైక్ స్కూటీని ఢీకొనడంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఒకరు ఏకంగా ఫ్లైఓవర్ నుంచి కిందపడ్డారు. మరో ప్రమాదంలో యువతి యువకుడు ప్రాణాలు కోల్పోయారు. అలా వరుసగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. 2019 నుంచి డేటా తీసుకుంటే.. ఈ నాలుగేళ్ల కాలంలోనే.. 13 మందిని వేర్వేరు ప్రమాదాల్లో ఈ ఫ్లైఓవర్ బలి తీసుకుంది. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. హైస్పీడ్‌తో పాటు ఫ్లైఓవర్ ఇంజనీరింగ్ డిఫాల్ట్ ప్రమాదాలకు కారణంగా మారుతున్నాయని అంటున్నారు పోలీసులు.

**జీవీఎంసీకి ఫిబ్రవరిలోనే లేఖ..**

ఫ్లై ఓవర్ ఇంజనీరింగ్ డిఫాల్ట్‌పై ఈ ఏడాది ఫిబ్రవరిలో జీవీఎంసీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌కు ట్రాఫిక్ పోలీసులు లేఖ కూడా రాశారు. ఆ తరువాత మరో నలుగురు వేర్వేరు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. నిన్న బైక్ యాక్సిడెంట్‌లో ఇద్దరు యువకులు మృతి చెందారు. మరోసారి జీవీఎంసీ దృష్టికి సమస్య తీసుకెళ్లాలని అధికారులకు సీపీ ఆదేశించారు. ఘటనా స్థలాన్ని సీపీ రవిశంకర్ అయ్యానార్ సందర్శించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణపై నిపుణులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

**ఆ మలుపులో అందుకే ప్రమాదాలు..**

తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై.. హై స్పీడ్‌తో వాహనాలు అదుపు తప్పుతున్న మాట ఒకటైతే.. మరోవైపు ఫ్లైఓవర్ అలైన్మెంట్ ఇంజనీరింగ్ కూడా లోపాలు ఉన్నాయన్నది గతంలోనే విశ్లేషించారు. వేర్వేరు చోట్ల ప్రమాదాలు సంభవించాయి. ఏడాదిలోనే మూడుకు పైగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ప్రాణాలు పోతూ ఉన్నాయి. ప్రధానంగా ఫ్లైఓవర్ ఎత్తు పల్లాలుగా ఉండడంతో పాటు రైల్వే స్టేషన్ వైపు ఫ్లైఓవర్ ఎండ్ అవుతున్న కొద్ది దూరంలోనే చిన్నపాటి మలుపు, ఆపై డౌన్ కూడా ఉంది. ఈ క్రమంలో హై స్పీడ్‌గా వస్తున్న వాహనాలు ఆ మలుపు వద్ద అదుపుతప్పి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. ఇదే విషయాన్ని పోలీసులు కూడా చెబుతున్నారు. దీనికి తోడు మలుపు తిరుగుతున్న సమయంలో.. రోడ్డుకు లెఫ్ట్ సైడ్ పల్లం ఉండాల్సింది పోయి.. రైట్ సైడ్ రోడ్డు టిల్ట్ ఉండడంతోనే.. ఈ ప్రమాదాలకు ఒక కారణమని ట్రాఫిక్ ఏడీసీపీ శ్రీనివాసరావు చెబుతున్నారు. హైస్పీడ్‌లో వస్తున్న వాహనాలు డౌన్ దిగే సమయంలో కంట్రోల్ చేయలేక పల్లం వైపు వెళ్లి డివైడర్‌ను ఢీ కొడుతున్నారని అంటున్నారు. దీంతో పాటు ఫ్లైఓవర్‌పై చాలా చోట్ల కూడా రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఇప్పటికే గతంలో ఒకసారి జీవీఎంసీ అధికారులు ఇన్స్పెక్షన్ చేశారు. కానీ శాశ్వత నివారణ చర్యలు చేపట్టలేదు. పోలీసులు స్పీడు కంట్రోల్ చేయగలుగుతున్నారు తప్ప.. రోడ్ ఇంజనీరింగ్ డిఫెక్ట్‌పై జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగమే చర్యలు చేపట్టాలని అంటున్నారు.

### మూకుమ్మడి దాడిలో గాయపడ్డ బస్సు డ్రైవర్ బీఆర్ సింగ్

గుద్దుతూ దాడి చేశారు. దెబ్బలు తాళలేక రోడ్డుపైనే కింద పడిపోయా. విచక్షణారహితంగా పొట్టపై తన్నారు. ఆ సమయంలో నేను బతుకుతానని అనుకోలేదు. దేవుడి దయవల్లే ప్రాణాలతో బయటపడ్డా. బస్సులోని ప్రయాణికులు, సహడ్రైవర్ వచ్చి కాపాడేందుకు ప్రయత్నించారు. ఆ ప్రయత్నంలో వారిపైనా దాడి చేశారు. దాడి దృశ్యాలు చిత్రీకరిస్తోన్న ఓ ప్రయాణికుడు, సహ డ్రైవర్ సెల్‌ఫోన్లను బలవంతంగా లాక్కొని ధ్వంసం చేశారు.

దాడి చేసిన వారిలో వైకాపా నేత ఒకరు ఉన్నట్టు స్థానికులు చెప్పారు. వాళ్లంతా ఏ పార్టీ వారనేది నాకు స్పష్టంగా తెలియదు. దాడి చేసిన 14 మంది ఫొటోలు నా వద్ద ఉన్నాయి. దాడి ఘటన మొత్తం ఫోన్‌లో రికార్డైంది. అన్ని ఆధారాలు ఉన్నాయి. నాపై దాడి చేసిన వారందరిపైనా కఠిన చర్యలు తీసుకోవాలి. పోలీసులు న్యాయం చేయకపోతే కోర్టును ఆశ్రయిస్తా. నిందితులకు శిక్షపడే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆర్టీసీ డ్రైవర్లపై ఇంత విచక్షణారహితంగా దాడి జరిగిన ఘటన నా 50ఏళ్ల సర్వీసులో ఎప్పుడూ చూడలేదు" అని బాధిత డ్రైవర్ ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి పరిధిలోని మద్దూరుపాడు సమీపంలో జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన దృశ్యాలు శనివారం సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి.. దేవరకొండ సుధీర్, శివారెడ్డి, మల్లి, విల్సన్, కిరణ్‌లతో పాటు మొత్తం పది మందిపై హత్యాయత్నం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు కావలి డీఎస్పీ వెంకటరమణ తెలిపారు. డ్రైవరుపై దాడి చేసిన నిందితులపై ఇప్పటికే నేరారోపణలు ఉన్నాయి. సస్పెక్ట్‌షీట్ తెరిచి ఉంది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు సిద్ధమైన కార్మిక సంఘాలు..

కావలిలో ఆర్టీసీ డ్రైవర్ బి.ఆర్.సింగ్‌పై దాడికి నిరసనగా ఆర్టీసీ ఉద్యోగులు ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు దిగాలని నిర్ణయించారు. దాడిని తీవ్రంగా ఖండించిన ఏపీ పీటీడీ, ఎన్‌ఎంయూ నేతలు ఆందోళనలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల్లో కార్మికులు నిరసన చేపట్టాలని, నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలపాలని ఎన్‌ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఉద్యోగిపై భౌతికంగా దాడి చేసిన వారికి శిక్ష పడే విధంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### రాష్ట్రపతిని కలిసిన ప్రముఖ యోగా గురువు డాక్టర్ అనిల్ జైన్

అతని నిబద్ధతకు ఉదాహరణ.

ప్రముఖ యోగా గురువుగా, డాక్టర్ జైన్ అనేక అంతర్జాతీయ యోగా సమావేశాలలో పాల్గొనడం మరియు కైలాష్ మానససరోవర్ వద్ద 22,000 అడుగుల అస్థిరమైన ఎత్తులో 88కి పైగా వివిధ యోగాసనాలను ప్రదర్శించడం వంటి విజయాల జాబితాను కలిగి ఉన్నారు. అతను వివిధ ప్రభుత్వ మరియు ప్రజా సంస్థలలో పదవులను కలిగి ఉన్నాడు, భారత్ ప్రభుత్వంలోని అనేక ముఖ్యమైన కమిటీలు మరియు బోర్డులలో నామినేటెడ్ సభ్యునిగా పనిచేస్తున్నాడు.

డాక్టర్ అనిల్ జైన్ యోగా మరియు నేచురోపతి సూత్రాల పట్ల అచంచలమైన అంకితభావం అసంఖ్యాక వ్యక్తుల జీవితాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూనే ఉంది, సంపూర్ణ శ్రేయస్సు మరియు మానవాళికి సేవ చేసే స్ఫూర్తిని కలిగి ఉంది.

### ఐరాసలో భారత్ ఓటింగ్‌కి దూరం : ప్రియాంక దిగ్భ్రాంతి

ఒక దేశానికి అండగా నిలబడాల్సిన మన దేశం, మానవత్వంలోని ప్రతి చట్టాన్ని తుడిచిపెట్టే సమయంలో ఒక స్టాండ్ తీసుకోవడానికి నిరాకరించడం విరుద్ధం.' అని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు.

జోర్డాన్ తీర్మానానికి అనుకూలంగా 121 దేశాలు ఓటు వేయగా.. 44 దేశాలు ఓటింగ్‌కి గైర్హాజరయ్యాయి. 14 దేశాలు ఓటింగ్‌ని వ్యతిరేకించాయి.

### ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం

నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కూడా రాష్ట్ర అవతరణ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఈ మేరకు ఆయా జిల్లాలోని అధికార యంత్రాంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### మొదకొండమ్మ తల్లి కి 26 లక్షల రూపాయిలు బంగారు ఆభరణాలు

కుమార్తె కు ఆలయ కమిటీ చైర్మన్ భాగ్యలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా మర్యాద పూర్వకంగా అమ్మవారి ఫొటో శాలువా తో సత్కరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు, జనసేన అరకు పార్లమెంట్ కన్వీనర్ వంపురు గంగులయ్య ,బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కుడా కృష్ణారావు ,అరకు అసెంబ్లీ కన్వీనర్ ధర్మరాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు తాంగుల సత్యవతి, బీజేపీ జిల్లా కార్యదర్శులు సల్లా రామకృష్ణ రాఘవేంద్రరావు బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ ఈశ్వరావు ,11 మండలానికి చెందిన బీజేపీ అధ్యక్షులు ,కార్యదర్శులు , ఉపాధ్యక్షుడు సెరభ వేమనబాబు, మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర,ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు రత్నం, తదితరులు

ఈ కార్యక్రమానికి మరియు మహిళలు అధిక సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు అభిమానులు, నాయకులు వ్యాపారస్తులు హాజరయ్యారు.

# విశాఖ సమాచారమ్

ఆదివారం 29-10-2023


# ఎందుకీ మానవ జన్మ?

జీవితం మీద మనకు విసుగు పుట్టినప్పుడు 'ఛీ మనిషిగా ఎందుకు పుట్టాను రా బాబూ' అని మనం అనుకుంటూ ఉంటాం. అసలు మనిషి జన్మ ఏమిటి, దీనికి విముక్తి ఎప్పుడు అనే విషయాలను తెలుసుకుందాం.

నిజంగా మానవ జన్మ అంత నీచనికృష్టమైనదా, అసలు మనం ఈ భూమ్మీద ఎందుకు పుట్టాంశ్ఞా%? ఎందుకు చనిపోతున్నాం? చనిపోయాక ఎక్కడికి పోతాం? ఇలాంటి ప్రశ్నలన్నీ మనిషికి సర్వసాధారణంగా వస్తుంటాయి.

మనం అనుకున్నట్లుగా మనిషి జన్మ నీచమైనది కాదు,ఉత్తమోత్తమమైనది. 'పునరపి జననం,పునరపి మరణం' అంటారు. జన్మ అంటే మళ్లీ పుట్టడంశ్ఞా% అంటే చనిపోయిన వాళ్ళు మళ్ళీ పుట్టడమే జన్మ. కానీ తిరిగి మానవ జన్మే వస్తుంది అని మాత్రం చెప్పలేం. ఎందుకంటే మనం ఎలాంటి జన్మ ఎత్తాలో మనం సంపాదించుకున్న జ్ఞానం మీద మాత్రమే ఆధారపడి ఉంటుంది. కర్మ ఫలాలను బట్టే మనిషి జన్మ ఉంటుంది. మనిషి జన్మ అనేది దేవుడికి మనిషి చేరువ కావడానికి దొరికిన ఓ అపూర్వమైన అవకాశం. భక్తి మార్గంలో ఉండి వైరాగ్యం చెంది భగవంతుడిని చేరుకోవడానికి మనిషి జన్మ తప్పితే మరో జన్మలో ఆ అవకాశం లేదు. అయినా పూర్వ జన్మ పుణ్య ఫలంతో సాలీడు, ఏనుగు, పాము, నెమలి వంటివి దేవుడిని పూజించి ముక్తి పొందినట్టు మన పురాణ గ్రంథాలు తిరగేస్తే తెలుస్తుంది. కానీ మనిషిగా పుట్టిన వారంతా భగవంతుడికి దగ్గరయ్యే మార్గాన్ని నిజంగా ఉపయోగించుకుంటున్నారా లేదా అనేది మనకు మనం ఆలోచించుకోవాలి. మనిషి పుట్టినప్పటి నుంచి తాను చెయ్యాల్సిన మంచి పనులు చేయక తప్పదు. సంసార సాగరంలో ఈదుకుంటూ పోవడం తప్ప మనకు మరో దారి లేదు. ఇందులో మరో దారి లేదు.

'మనుషులకేనా చెట్లకు ఉండవా... ఇవన్నీ మానవ మాత్రులకేనా చెట్టూ చేమలకు ఉండవా?' అని మీరనుకోవచ్చు.

అక్కడికే వద్దాం...

ఒక చెట్టుకు మొగ్గ వచ్చింది. అది పువ్వై ఆ తర్వాత కాయగా మారింది. పండిపోయి కొంతకాలానికి అది నేల రాలిపోతుంది. ఇక్కడ మనం గమనించాల్సిన విషయం ఏమిటంటే పిందెగానో, కాయగానో ఉన్నప్పుడు దానిని కొమ్మ నుంచి కోసి వేరు చేస్తున్నప్పుడు అది ఉన్న చోటు నుంచి నీరు కారుతుంది. కాయ మొదలు లోనూ ఆ నీటి తడిని మీరు చూడవచ్చు. కానీ పండు రాలినప్పుడు కొమ్మలో ఎలాంటి నీటి తడి ఉండదు. పండు రాలిన చోట కూడా నీటి తడి ఉండదు. కానీ కాయ కోస్తున్నప్పుడు నీటి తడి ఉండటానికి కారణం, 'అయ్యో మరిన్ని రోజులు నన్ను అంటిపెట్టుకుని ఉంటే అది పండు అయ్యేది కదా'అని చెట్టు కొమ్మ కంట తడి పెడుతుంది. కాబట్టి అక్కడ నీటి తడిని మనం చూస్తుంటాం.

అలాగే కాయ మొదలులోనూ ఆ నీటి తడి ఉంటుంది. 'అయ్యో ముందుగానే నన్ను చెట్టు కొమ్మ నుంచి వేరు చేసేశారు కదా' అని కాయ కూడా బాధపడుతుంది.

కానీ పండు విషయంలో అలా కాదుశ్ఞా%. కాయ పండి రాలుతున్నప్పుడు చెట్టు కొమ్మన నీటి తడి కనిపించదు. పండు మొదలు లోనూ నీటి తడి ఉండదు. రెండింటిలోనూ ఓ పరిపక్వత వస్తుంది. దాని బంధం అయిపోయింది కాబట్టే పండు రాలిపోయిందని చెట్టు కొమ్మ అనుకుంటుంది. పండు కూడా తన కాలం ముగిసినట్టు అనుకోవడంతో అటూ ఇటూ రెండువైపులా బాధ అనేది ఉండదు. అలాంటిదే మనిషి జీవితం కూడా.

సంసార చక్రంలో ఉండి కుటుంబ వ్యవహారాలు సాగిస్తున్న సమయంలో ఉన్నట్టుండి పక్కకు తప్పుకుంటే అటు కుటుంబ సభ్యులకూ బాధే. మధ్యలోనే దూరమవుతున్నామని అతనికీ బాధే. ఆ వ్యక్తి తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి నెమ్మదిగా జ్ఞానమార్గం వైపు అడుగులు వేస్తూ అందులో మునిగి తేలినప్పుడు అటు అతనికీ ఇటు కుటుంబ సభ్యులకూ బాధ ఉండదు. రెండువైపులా కన్నీరు కార్చడం అనేది ఉండదు.

జ్ఞానమనేది ఒక్క రోజులో వచ్చేది కాదు. నెమ్మదిగా రావాలి. అందుకే మెల్లమెల్లగా దాని వైపు అడుగులు వేయాలి.

కర్మ ఫలాలు ఏమిటో తెల్సుకుందాం. జ్ఞానం, కర్మలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయి. జ్ఞానం పెరిగే కొద్దీ కర్మలు అంతరిస్తాయి. అనేక జన్మలుగా మనం చేసిన పాపపుణ్యాలు కర్మల రూపంలో మనతోనే వస్తాయి.

ఈ కర్మలు మూడు రకాలుగా ఉంటాయి. 'ఆగామి, సంచితం, ప్రారబ్ధం' అని మూడు రకాలుగా ఈ కర్మలు ఉంటాయి.

నిత్యం మనం చేసే కర్మలన్నీ ఆగామి కర్మల కిందికే వస్తాయి. కొన్ని వెంటనే ఫలిస్తాయిశ్ఞా% మరికొన్ని తర్వాతి జన్మల్లో ఫలితాన్ని చూపిస్తాయి. మనం ఎన్ని పాపాలు చేశాం? ఎన్ని పుణ్యాలు చేశాం? దానధర్మాలు ఏమైనా చేశామాశ్ఞా% లాంటివన్నీ ఆగామి కర్మల కిందికే వస్తాయి.

ఇక సంచిత కర్మలలోకి వెళదాం. మనం పూర్వ జన్మలో చేసిన కర్మలు ఈ జన్మకు వచ్చాయనుకోండి మనం ఈ జన్మలో కూడా వాటిని అనుభవించకుంటే అవి మళ్లీ రాబోయే జన్మకు వెళ్లిపోతాయి.

వీటిని సంచిత కర్మలు అంటారు. ఉదాహరణకు గత జన్మలో మీరు ఒకర్ని హత్య చేశారనుకుందాం ఈ జన్మలో దాని ఫలితం అనుభవించాల్సి ఉన్నా రకరకాల కారణాలవల్ల అది జరగలేదు అది రాబోయే జన్మకు తరలిపోతుంది. దీన్ని సంచిత కర్మ అంటారు.

ఇక ప్రారబ్ధం విషయానికి వస్తే అంతా నా ప్రారబ్ధం అని మనం తరచూ అంటూ ఉంటాం.

# క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.వి.మురళీకృష్ణ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి, దర్యాప్తు లో ఉన్న సాధారణ, తీవ్రమైన , ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులు, 174 సి.ఆర్.పి.సి కేసులు, గంజాయి కేసులు మరియు మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్రికెట్ ప్రపంచకప్ జరుగుతున్న తరుణంలో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు అమాయక ప్రజలను సులువుగా డబ్బు సంపాదించవచ్చునే ఆశ చూపి బెట్టింగ్ లకు పాల్పడేటట్లు ప్రేరేపించడం వలన యువత ఆర్థికంగా నష్టపోతున్నారు. అలాగే గేమింగ్ యాప్ లు, పార్ట్ టైం జాబ్ లు, టాస్క్ లు పూర్తి చేయాలని లింక్ పంపించి క్లిక్ చేసే విధంగా తదితర సైబర్ క్రైమ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.చోరీలు, గంజాయి అక్రమ రవాణాకు పాల్పడి బెయిల్ పై వచ్చిన నిందితుల మీద ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు. వారు మరల నేరాలకు పాల్పడకుండా ఎప్పటికప్పుడు వారి సమాచారం సేకరించాలన్నారు. ఈ కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న నేరస్తులను ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వారిని త్వరితగతిన అరెస్ట్ చేయాలన్నారు.రాత్రి, పగలు గస్తీ తిరిగే పోలీసు సిబ్బంది అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా సేకరించి సరిపోల్చుకోవాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారించేందుకు మోటార్ వాహన చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.ఈ సమావేశంలో ప్రతిభ కనబరిచిన 40 మంది అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డ్ లతో జిల్లా ఎస్పీ సత్కరించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్., అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వి.సుబ్బరాజు, దిశా డీఎస్పీ మల్ల మహేశ్వరరావు, డి.టి.సీ డీఎస్పీ, పి.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ మూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, సతీష్, వెంకటరావు మరియు ఎస్సైలు రమణయ్య, జిల్లా సిఐలు, ఎస్సైలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సిద్ధార్థ నగర్ యూత్ ఆధ్వర్యంలోభారీ అన్న సామ్రాధన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈరోజు 22వ వార్డులో సిద్ధార్థ నగర్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రులు భాగములో భారీ అన్న సామ్రాధన జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీతల గోవిందు డైరెక్టర్ ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ వారి హాజరై భక్తులు అందరికీ ప్రసాదం తన చేతులతో వడ్డించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి ఎంవీవీ సత్యనారాయణ పార్లమెంటు సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త లలిత రైస్ 10 బ్యాగుల ధనసయించడం జరిగినది.

## "విశాఖ సమాచారమ్ 33 వ వార్షికోత్సవ వేడుకకు శుభాకాంక్షలు"



సూరంపూడి వారు విశాఖ సకల జనుల, రాజకీయ నాయకుల నాడీ, వేడీ బాగా తెలిసిన వాడు.

విశాఖ సువిశాల సాగర తీర వార్తలనే కాదు, సుదూర తీర వార్తలను సేకరించి ఒక గజమాలగా కూర్చి అను నిత్యం అంద చేస్తున్న సమర్థుడు.

విశాఖ సమాచారమ్ దిన పత్రిక అయన నిత్య ఆచారం.

విలువలతో కూడిన ఉత్తమ పాత్రికేయ సంపాదకుడు. అందరి మిత్రుడు.

అజాత శత్రువు, నిష్పక్ష పాతి, నిత్య కృషీవలుడు, నిరంతర వార్తన్వేషి.

నిన్నటి, నేటి తరాల రాజకీయ నాయకులందరి అభిమానాన్ని పుష్కాలంగా చూరగొంటున్న ఘనుడు వీరభద్రుడు. భద్రత గల వాడు.

మన అందరి అభిమాన నేత, రాబోయే కాలంలో కాబోయే మన విశాఖ పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత రాజ్య సభ సభ్యులు, జివిఎల్ నరసింహారావుని తన పాత్రికేయ చతురతతో విశాఖ సమాచారమ్ దిన పత్రిక 33 వ వార్షికోత్సవ వేడుకకు ముఖ్య అతిధిగా ఆహ్వానించిన అపర చాణుక్యుడు మన సూరంపూడి వీరభద్రుడు.

ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నా తన మార్కు వార్తలకు ప్రాధాన్యత నిస్తూ, నిరంతరాయంగా ఉత్తమ సంపాదకీయునిగా పేరు గాంచిన ప్రముఖ పాత్రికేయుడు.

నేడు తన కొంత భారాన్ని తన ప్రియ పుత్రిక, అల్లుడు శ్రీమతి శిరీష శ్రీరామ్‌లకు అందచేసిన నిస్వార్థ పరుడు, వారు వీరికి, వీరు వారికి ఒకరికి మరొకరు విశాఖ సమాచారమ్ కొరకు.

అటులనే ఆతని శ్రీమతి ఝాన్సీ రాణీ సదా వారి వెంట ఉంటూ సహకరించడం ఇరువురూ కలిసి ఉదయాన్నే నడతతో, నడక, వ్యాయామం చేయడం ఎంతైనా అభినందనీయం.

విశాఖ సమాచారమ్ దిన పత్రిక దినదిన ప్రవర్ధ మానంగా, నిరంతరాయంగా ప్రచురింపబడుతూ తన స్వరనోత్సవ వేడుకను కూడా అత్యంత వైభవోపేతంగా జరుపుకోవాలని ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ...,.

శుభాకాంక్షలతో
శ్రేయోభిలాషి
డా. నండూరి రామకృష్ణ

# భారత్ లో డిజిటల్ విప్లవం



### 6జీ లో అగ్రగామిగా నిలవబోతున్నాం
### ఇండియా మొబైల్ కాంగ్రెస్ లో ప్రకటించిన ప్రధాని మోదీ

**శిరీష ప్రత్యేక ప్రతినిధి**

న్యూఢిల్లీ: దేశంలో 5జీని వేగంగా విస్తరింపజేయడమే కాకుండా, 6జీ రంగంలో అగ్రగామిగా నిలిచే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రధానమంత్రి అన్నారు. ప్రపంచంలోనే కొత్త సాంకేతిక పరిజ్ఞానంలో భారత్... లీడర్ గా ఆవిర్భవిస్తోందని ప్రధానమంత్రి తెలిపారు. ఇండియా మొబైల్ సైన్స్ 2023 ఏడవ ఎడిషన్ ను నీ ఢిల్లీలో ప్రధాన మంత్రి ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన విద్యాసంస్థలకు వంద '5జీ యూజ్ కేస్ ల్యాబ్స్'ని ప్రకటించారు ప్రధాని. ఈ ల్యాబ్‌లు ' వంద 5జీ ల్యాబ్స్ ఇనిషియేటివ్' కింద అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రభుత్వం ప్రతి రంగంలో 'ప్రజాస్వామ్యీకరణ శక్తిని' విశ్వసిస్తుందని ఆయన తెలిపారు. భారతదేశం సెమీకండక్టర్ మిషన్ దాని దేశీయ డిమాండ్లను మాత్రమే కాకుండా ప్రపంచ అవసరాలను కూడా నెరవేర్చే లక్ష్యంతో పురోగమిస్తోందని తెలిపారు. ఒకానొకప్పుడు మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునే పరిస్థితి ఉంటె, ఇప్పుడు ఎగుమతుల్లోని అగ్రగామిగా నిలిచామని ఆయన చెప్పారు. అభివృద్ధి చెందుతున్న దేశం నుండి అభివృద్ధి చెందిన దేశానికి పరివర్తనను వేగవంతం చేసే ఉత్ప్రేరకంగా సాంకేతికత ఉంటుందని, అందులో మన దేశం నేతృత్వం వహించే స్థాయికి వెళ్లిందని ప్రధానమంత్రి అన్నారు

భారతదేశంలో గత ఏడాది జరిగిన 5జీ ఆవిష్కరణ మిగతా ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందని శ్రీ మోదీ తెలిపారు. 5జీ విజయవంతమైన తర్వాత భారతదేశం ఆగిపోలేదని, ప్రతి వ్యక్తికి దానిని తీసుకెళ్లే పనిని చేపట్టిందని ఆయన ఉద్ఘాటించారు. "భారతదేశం 5జీ రోల్ అవుట్ దశ నుండి 5జీ రీచ్ అవుట్ దశకి మారింది" అని ఆయన అన్నారు. 5జీ రోల్అవుట్ అయిన ఒక సంవత్సరంలోనే, 97 శాతం కంటే ఎక్కువ నగరాలు, 80 శాతం జనాభాను కవర్ చేసే 4 లక్షల 5జీ బేస్ స్టేషన్‌ల అభివృద్ధి గురించి ప్రధాన మంత్రి తెలియజేశారు. మధ్యస్థ మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ వేగం ఒక సంవత్సరంలోనే 3 రెట్లు పెరిగిందని ఆయన నొక్కి చెప్పారు. బ్రాడ్‌బ్యాండ్ వేగం విషయంలో భారత్ 118వ స్థానం నుంచి 43వ స్థానానికి చేరుకుందని ఆయన అన్నారు. "దేశంలో 5జీ నెట్‌వర్క్‌ను విస్తరించడమే కాకుండా 6జీ లో అగ్రగామిగా ఎదగడానికి కూడా ప్రాధాన్యత ఇస్తోంది" అని ఆయన వ్యాఖ్యానించారు. 2జి సమయంలో జరిగిన కుంభకోణాన్ని ఎత్తిచూపిన ప్రధాన మంత్రి, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో జరిగిన 4జి అమలులో ఎలాంటి మచ్చలు లేవని అన్నారు. 6జీ టెక్నాలజీతో భారత్ అగ్రగామిగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఇంటర్నెట్ కనెక్టివిటీ, వేగంలో ర్యాంకింగ్ మెరుగుదలకు మించి జీవన సౌలభ్యం మెరుగుపడుతుందని ఆయన అన్నారు. విద్య, వైద్యం, పర్యాటకం మరియు వ్యవసాయంలో మెరుగైన కనెక్టివిటీ, వేగం ప్రయోజనాలను ఆయన వివరించారు.

"బలమైన ప్రజాస్వామ్యం పై మనకు నమ్మకం ఉంది. అభివృద్ధి ప్రయోజనం ప్రతి వర్గానికి, ప్రాంతానికి చేరాలి, భారతదేశంలోని వనరుల నుండి ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందాలి, ప్రతి ఒక్కరూ గౌరవప్రదమైన జీవితాన్ని కలిగి ఉండాలి. సాంకేతికత ప్రయోజనం ప్రతి ఒక్కరికి చేరుకోవాలి. మేము ఈ దిశలో వేగంగా పని చేస్తున్నాము" అని ప్రధాన మంత్రి అన్నారు. "నాకు, ఇది అతిపెద్ద సామాజిక న్యాయం" అన్నారాయన. "మూలధనానికి ప్రాప్యత, వనరులకు ప్రాప్యత, సాంకేతికతను పొందడం మా ప్రభుత్వానికి ప్రాధాన్యత. ముద్రా పథకం కింద పూచీకత్తు రహిత రుణాలు, మరుగుదొడ్లకు ప్రాప్యత, జేఏఎం త్రిముఖ వ్యూహం ద్వారా డీబీటీ ఒక ఉమ్మడి వ్యవస్థను కలిగి ఉన్నాయని, అవి సామాన్య పౌరులకు గతంలో పొందలేని హక్కులను భరోసా ఇస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో టెలికాం టెక్నాలజీ పాత్రను ఎత్తిచూపిన ఆయన, భారత్ నెట్‌ని దాదాపు 2 లక్షల గ్రామ పంచాయతీలను బ్రాడ్‌బ్యాండ్‌తో అనుసంధానం చేసినట్లు పేర్కొన్నారు. 10,000 అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు సుమారు 75 లక్షల మంది పిల్లలను అత్యాధునిక సాంకేతికతను అందిస్తున్నాయి. నేడు ప్రారంభించిన 5జీ వినియోగ ల్యాబ్‌లు కూడా ఇదే ప్రభావాన్ని చూపుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఈ ల్యాబ్‌లు యువతను పెద్ద కలలు కనేలా ప్రేరేపిస్తాయి, వాటిని సాధించడానికి వారికి విశ్వాసాన్ని ఇస్తాయి" అని ఆయన చెప్పారు.

భారతదేశ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచంలో తనకంటూ ఒక ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకుందని ప్రధాన మంత్రి ఉద్ఘాటించారు. "భారతదేశం యునికార్న్‌ల శతాబ్దాన్ని చాలా తక్కువ సమయంలో చేసింది. ఇప్పుడు ప్రపంచంలోని టాప్ 3 స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలలో ఒకటిగా మారింది" అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. 2014కి ముందు, భారతదేశంలో కేవలం కొన్ని వందల స్టార్టప్‌లకు మాత్రమే ఉండేవని , అయితే నేడు ఆ సంఖ్య దాదాపు లక్షకు పెరిగిందని ప్రధాన మంత్రి చెప్పారు. దేశంలోని స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేసేందుకు ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ చేపట్టిన 'ఆస్పైర్' కార్యక్రమాన్ని కూడా ప్రధాని మోదీ స్పృశించారు. ఈ చర్య భారతదేశంలోని యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారతదేశ ప్రయాణాన్ని గుర్తుంచుకోవాలని ఆయన ఉద్ఘాటించారు. కాలం చెల్లిన సాంకేతికత వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, గత ప్రభుత్వాలు కూడా ఇదే స్థితిలో ఉన్నాయని మోదీ గుర్తు చేశారు. కమాండ్‌లు పని చేయని స్తంభింపచేసిన మొబైల్ పరికరానికి సారూప్యతను చూపడం ద్వారా గత ప్రభుత్వాల కాలం చెల్లిన పద్ధతులను ప్రధాన మంత్రి ఎత్తి చూపారు. "2014 తర్వాత, బ్యాటరీలను మార్చడం లేదా సిస్టమ్‌ను రీస్టార్ట్ చేయడం వంటి వ్యర్థ ప్రయాసలు ను ప్రజలు వదిలివేశారని ప్రధాని అన్నారు. భారతదేశం మొబైల్ ఫోన్‌ల దిగుమతిదారుగా ఉండేదని, అయితే నేడు, భారతదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద మొబైల్ తయారీదారుగా అవతరించిందని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాల హయాంలో ఎలక్ట్రానిక్ తయారీ విషయంలో దృష్టి సారించిన లోపాన్ని పేర్కొంటూ, నేడు దేశంలో తయారైన దాదాపు రూ. 2 లక్షల కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్‌ను ఎగుమతి చేస్తోందని శ్రీ మోదీ తెలియజేశారు. భారతదేశంలో పిక్సెల్ ఫోన్‌లను తయారు చేస్తామని గూగుల్ ఇటీవల చేసిన ప్రకటనని కూడా అయన ప్రస్తావించారు.

మొబైల్, ఎలక్ట్రానిక్స్ తయారీలో ఈ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరాన్ని ప్రధాని నొక్కి చెప్పారు. "టెక్ ఎకోసిస్టమ్‌లో హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రెండింటి విజయం కోసం, భారతదేశంలో బలమైన సెమీ కండక్టర్ తయారీ రంగాన్ని నిర్మించడం చాలా ముఖ్యం", సెమీకండక్టర్ల అభివృద్ధికి 80 వేల కోట్ల రూపాయల పిఎల్ఐ పథకం కొనసాగుతోందని ఆయన తెలిపారు. నేడు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెమీకండక్టర్ కంపెనీలు భారతీయ కంపెనీల సహకారంతో సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ సౌకర్యాలపై పెట్టుబడి పెడుతున్నాయి. భారతదేశం సెమీకండక్టర్ మిషన్ దాని దేశీయ డిమాండ్‌ను మాత్రమే కాకుండా ప్రపంచ అవసరాలను కూడా తీర్చాలనే దృక్పథంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు.

అభివృద్ధి చెందుతున్న దేశాన్ని అభివృద్ధి చేసే అంశాలలో సాంకేతికతకు ఉన్న ప్రాధాన్యతను ఎత్తిచూపిన ప్రధాన మంత్రి, డిజిటల్ సాంకేతికత అభివృద్ధిలో భారతదేశం దూసుకుపోతోందని అన్నారు. వివిధ రంగాలను సాంకేతికతతో అనుసంధానం చేసే కార్యక్రమాలను వివరిస్తూ , ప్రధాన మంత్రి లాజిస్టిక్స్‌లో పీఎం గతిశక్తి, ఆరోగ్యంలో జాతీయ ఆరోగ్య మిషన్, వ్యవసాయ రంగంలో అగ్రి స్టాక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లను ప్రస్తావించారు. సైంటిఫిక్ రీసెర్చ్, క్వాంటం మిషన్, నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్, స్వదేశీ డిజైన్లు, టెక్నాలజీ డెవలప్‌మెంట్‌లో భారీ పెట్టుబడులను ఆయన ప్రస్తావించారు.

సైబర్ సెక్యూరిటీ, నెట్‌వర్క్ మౌలిక సదుపాయాల భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశం గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. జీ 20 సమ్మిట్‌లో 'సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన ప్రపంచ ప్రమాదాలు' అనే అంశంపై జరిగిన చర్చను గుర్తు చేసుకున్నారు. సైబర్ భద్రత కోసం మొత్తం తయారీ విలువ గొలుసులో స్వీయ-విశ్వాసం చాలా ముఖ్యమైనదని పేర్కొన్న ప్రధాన మంత్రి, విలువ గొలుసులోని ప్రతిదీ జాతీయ డొమైన్‌కు చెందినప్పుడు, అది హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ లేదా కనెక్టివిటీ అయినప్పుడు భద్రతను నిర్వహించడం సులభతరం అవుతుందని నొక్కిచెప్పారు. ప్రపంచ ప్రజాస్వామ్య సమాజాలను సురక్షితంగా ఉంచడం గురించి ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో చర్చలు జరపాల్సిన అవసరాన్ని శ్రీ మోదీ నొక్కి చెప్పారు గతంలో కొత్త టెక్నాలజీల స్వీకరణకు వచ్చినప్పుడు తప్పిపోయిన అవకాశాల గురించి ప్రధాన మంత్రి విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికే అభివృద్ధి చెందిన టెక్నాలజీలలో భారతదేశం తన ప్రతిభను ప్రదర్శించిన భారతదేశ ఐటీ రంగాన్ని ఆయన ప్రస్తావించారు. "ఈ 21వ శతాబ్ద కాలం భారతదేశపు ఆలోచనా నాయకత్వానికి సంబంధించిన సమయం" అని శ్రీ మోదీ ఉద్ఘాటించారు. ఇతరులు అనుసరించగలిగే కొత్త డొమైన్‌లను రూపొందించాలని ఆలోచనా పరులు, దిగ్గజాలను కోరారు. ఈ రోజు డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో మొత్తం ప్రపంచానికి అగ్రగామిగా ఉన్న యూపీఐ ని ఉదహరించారు. "భారతదేశంలో యువ జనాభా శక్తి, శక్తివంతమైన ప్రజాస్వామ్య శక్తి ఉంది" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ సభ్యులు, ముఖ్యంగా యువ సభ్యులు ఈ దిశగా ముందుకు సాగాలని ఆయన కోరారు. "ఈ రోజు మనం అభివృద్ధి చెందిన భారతదేశం కావాలనే లక్ష్యాన్ని సాకారం చేస్తున్నప్పుడు, ఆలోచనాపరులుగా ముందుకు సాగడం ద్వారా మొత్తం రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగలవు" అని ప్రధాన మంత్రి ముగించారు. కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్, కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి శ్రీ దేవుసిన్హ చౌహాన్, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ ఆకాష్ ఎం అంబానీ, భారతీ ఎంటర్‌ప్రైజెస్ చైర్మన్ శ్రీ సునీల్ భారతీ మిట్టల్, ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ శ్రీ కుమార్ మంగళం బిర్లా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కమిషనరేట్‌లో వాల్మీకి జయంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను బోధించే రామాయణ మహా కావ్యాన్ని లిఖించి అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా పోలీసు కమీషనర్ కార్యాలయం నందు నగర పోలీస్ కమిషనర్ డా॥ ఎ.రవి శంకర్, ఐ.పీ.ఎస్. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి బోయవాడిగా పుట్టి, వేటగాడిగా తన జీవితాన్ని ప్రారంభించి, ప్రపంచంలోనే మొట్టమొదటి ఇతిహాసం అయిన రామాయణాన్ని రచించి, ఆదికవిగా పరివర్తనం చెందిన మహర్షి వాల్మీకి జీవిత చరిత్రను గుర్తు చేసుకుంటూ పట్టుదల, కఠోర దీక్షతో ఏదయినా సాధించగలమని తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో ఏ.డి.సి.పి(ఎస్.బి) ఈ. నాగేంద్రుడు, ఏ.డి.సి.పి(ఏ.అర్) కే. సుబ్రమణ్యం గారు, ఎ.సి.పి(ఎస్.బి), అర్మ్‌డ్ రిజర్వ్ అర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు మరియు ఇతర సిబ్బంది .

# వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తి దాయకమని సంయుక్త కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్ కొనియాడారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ ఆదికవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి జీవితం స్ఫూర్తిదాయకమని, సంస్కృతంలో పద్యాలు రాసిన తొలికవిగా, రామాయణాన్ని సంస్కృతంలోనే పద్యాలతో రచించిన ఆదికవిగా గుర్తింపుపొందారని తెలిపారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడిచి తమ జీవిత లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని జెసి ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, బిసి సంక్షేమ శాఖ అధికారిని శ్రీదేవి, ఏవో ఈశ్వర రావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఅభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79 వ వార్డు లంకెలపాలెం జంక్షన్ లో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి 10వ వార్షికోత్సవ సంబరాలు వచ్చేనెల 13 14 15 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా ఈ నెల 15వ తేదీ నుండి ప్రతిరోజు ఆలయం వద్ద ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తుల ఆర్థిక సహాయంతో ఈ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చేనెల 15వ తారీఖు బుధవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

# చంద్రబాబుతో ములాఖత్ తర్వాత సంచలన విషయాలు బయటపెట్టిన నారా లోకేష్



టీడీపీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు ఆరోగ్యం, భద్రత, బరువుపై ఇన్ని రోజులుగా పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు ఆందోళనే అక్షరాలా నిజమైంది. ఓ వైపు అనారోగ్యం, మరోవైపు భద్రత విషయంపై ఏసీబీ కోర్టు జడ్జికి చంద్రబాబు లేఖ రాస్తూ సంచలన విషయాలను ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి రోజే చంద్రబాబుతో సతీమణి నారా భువనేశ్వరి, నారా లోకేష్, నారా బ్రహ్మణి ములాఖత్ అయ్యారు. వీరితో పాటు తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ కూడా ఉన్నారు. ములాఖత్ అనంతరం బాబు ఆరోగ్యం, బరువు, భద్రతకు సంబంధించి సంచలన విషయాలను మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు.

దమ్ముంటే చూపించండి!

'స్కిల్ డెవలప్మెంట్ కేసులో దమ్ముంటే సీఐడీ, ప్రభుత్వం ఆధారాలు చూపాలి. వ్యవస్థలను మేనేజ్ చేసి చంద్రబాబును జైల్లో ఉంచారు. బెయిల్‌పై జగన్ పదేళ్ల ఎలా బయట వున్నారు? బాబాయిని చంపిన ఎంపీ అవినాష్ రెడ్డి కూడా రోడ్డుపై తిరుగుతున్నారు. ఏ తప్పు చేయని చంద్రబాబును 50 రోజులుగా జైల్లో పెట్టారు. 50 రోజులుగా స్కిల్ కేసులో ఏ చిన్న ఆధారం కూడా ప్రభుత్వం చూపించలేకపోయింది. చంద్రబాబును నంద్యాలలో అరెస్ట్ చేసి 50 రోజులుగా జైల్లోనే ఉంచారు. ఏపీలో వ్యక్తిగత కక్ష సాధింపులు చూస్తున్నాం. చంద్రబాబు చనిపోవాలి, చంద్రబాబును చంపేస్తామని వైసీపీ నేతలు బాహాటంగా చెబుతున్నారు. కేసుతో ఎలాంటి సంబంధంలేని నా తల్లి భువనేశ్వరిని కూడా జైలుకు పంపిస్తామని వైసీపీకి చెందిన మహిళా మంత్రి మాట్లాడుతున్నారు. నిజం గెలవాలి అని బస్సు యాత్రతో ప్రజల్లోకి నా తల్లి వెళ్తే ఆమెను కూడా అరెస్టు చేస్తామంటారా? ఇది ఎంతవరకు సమంజసం? మళ్లీ మళ్లీ చెబుతున్నా చంద్రబాబు ఏ తప్పూ చేయలేదు. చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లకుండా కుట్రలు చేస్తున్నారు. చంద్రబాబును అక్రమంగా జైల్లో ఉంచి ఏం సాధించారు? వైసీపీ అరాచకాలను వదిలేది లేదు. మళ్లీ సవాల్ చేస్తున్నా- దమ్ముంటే ఎక్కడ అవినీతి జరిగిందో చూపించండి. కంటి డాక్టర్ ఆపరేషన్ అవసరం అని చెబితే ఆ డాక్టర్‌పై జైలు అధికారులు ఒత్తిడి తెచ్చారు. జైలు అధికారులకు స్వేచ్ఛ లేదు. నాన్న ఆరోగ్యానికి సంబంధించి రెండు రిపోర్టర్లు మా దగ్గర ఉన్నాయి. ఆపరేషన్ అవసరం అని డాక్టర్ ఇచ్చిన రిపోర్ట్ కూడా మా దగ్గరుంది. అర్జెంట్ లేదని ఇప్పించిన రిపోర్ట్ మా దగ్గర ఉన్నాయి. ఆపరేషన్ అవసరం అని డాక్టర్ రిపోర్ట్ ఇస్తే అదే డాక్టర్‌తో ఆపరేషన్ అర్జెంట్ కాదని రిపోర్ట్ ఇప్పించారు' అని నారా లోకేష్ చెప్పుకొచ్చారు.

అవును నిజమే - జైల్లో డ్రోన్‌లు ఎగురుతున్నాయి. చంద్రబాబు జైల్లోకి వెళ్లేటప్పుడు ఫొటోలు బయటకు వచ్చాయి. ఈ ఘటనకు సంబంధించి హెూం మంత్రి సమాధానం చెప్పాలి. సజ్జల జైళ్ల శాఖ డీఐజీతో ఎందుకు ఫోన్‌లో మాట్లాడుతున్నారు. సీఐడీ పోలీసులు కాల్ డేటా ఎందుకు ఇవ్వరు? చంద్రబాబు బరువు తగ్గారు. 72 నుంచి 66 కిలోలకు బరువు తగ్గారు. నాకు చాలా బాధగా ఉంది. కోర్టుల్లో చంద్రబాబు పిటిషన్లపై ముఖుల్ రోహిత్గీతో వాయిదాలు వేయిస్తున్నారు. మేం రెడీగా ఉంటే వాయిదాలు అడుగుతున్నారు. తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ విషయమై కాసాని జ్ఞానేశ్వర్ హైదరాబాద్‌లో మీడియాతో చెబుతారు. వైసీపీ సామాజిక బస్సు యాత్ర ఎందుకు? దళితులను చంపిన వైసీపీ నేతలను జగన్ పక్కన కూర్చోబెట్టుకుంటున్నారు. దళితుల పథకాలను జగన్ రద్దు చేశారు' అని జగన్ సర్కారుపై లోకేష్ కన్నెర్రజేశారు. మొత్తానికి చూస్తే గత కొన్నిరోజులుగా టీడీపీ శ్రేణుల్లో నెలకొన్న ఆందోళనకు ఇవాళ్టితో తెరపడింది. ఓ వైపు చంద్రబాబు రాసిన లేఖ విషయంలో, కుటుంబ సభ్యులు చెబుతున్న మాటలను కోర్టులు, ప్రభుత్వం ఎలా పరిగణనలోనికి తీసుకుని బాబుకు భద్రత కల్పిస్తుందో చూడాలి మరి.

# అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరాలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించాలని, సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలనే ఉద్దేశ్యంతోనే ఉత్సవాల నిర్వహణలో చొరవ చూపిస్తూ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల మధ్య సమన్వయానికి కృషి చేస్తున్నామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుంచి, సుదూర ప్రాంతాల నుంచి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ ఉద్దేశ్యంతోనే ప్రముఖులను సోమవారంనాడే దర్శనాలు పూర్తిచేసుకోవాలని కోరుతున్నట్టు చెప్పారు. తాను కూడా సోమవారం నాడే దర్శనం చేసుకుంటానని, ఇతరులను కూడా సోమవారం నాడే దర్శనాలు చేసుకోవాలని కోరుతున్నట్టు పేర్కొన్నారు. పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవ జాతర ఏర్పాట్లను పరిశీలించే నిమిత్తం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శనివారం ఆలయం పరిసర ప్రాంతాలను పరిశీలించి రెవిన్యూ, దేవాదాయ, పోలీసు అధికారులతో ఏర్పాట్లపై చర్చించారు. సాధారణ భక్తుల దర్శనాలకు వీలుగా మంగళవారం నాడు ప్రముఖుల తాకిడి లేకుండా చూసేందుకే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.



ఆలయంలోకి భక్తులు క్యూలైన్ల ద్వారా ప్రవేశం, దర్శనానంతరం తిరిగి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ప్రముఖులు ఆలయంలోకి ప్రవేశించే ద్వారం వద్ద ఏర్పాట్లు, ఈ మార్గంలో ప్రవేశాలు నియంత్రించేందుకు చేస్తున్న ఏర్పాట్లపై ఆలయ అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ ఏడాది అధికంగా భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తారని భావిస్తున్నట్టు చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. క్యూలైన్లలో నిల్చొనే వారికి తగిన నీడ కల్పించడంతోపాటు భక్తులకు తాగునీరు, మజ్జిగ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అందించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. పండుగలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను కోరామన్నారు.

ఉత్సవాల కోసం మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరాన్ని సుందరీకరణ చేశామని, ప్రతి జంక్షన్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మూడు రోజుల పండగ కోసం వచ్చేవారికోసం మెగా మ్యూజికల్ నైట్, ఆనందోబ్రహ్మ వంటి వినోద కార్యక్రమాలు, 13 వేదికల్లో ఏర్పాటు చేశామని, షాపింగ్ చేసేవారి కోసం అఖిల భారత డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాదాపు 200 స్టాల్స్ వివిధ రాష్ట్రాల నుంచి ఏర్పాటవుతున్నాయని చెప్పారు. ఆలయ అభివృద్ధి కోసం వ్యాపారస్తులు స్వచ్ఛందంగా తమ షాపులను ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, దీనివల్ల ఆలయాన్ని విస్తరించి క్యూలైన్లను అదనంగా ఏర్పాటుచేసే అవకాశం ఏర్పడిందన్నారు. పండుగ బాగా జరగాలన్నదే అందరి ఆలోచనగా వుందన్నారు. ఇందులో రాజకీయాలకు తావులేదని, తమ స్వార్థం ఏమీలేదని స్పష్టం చేశారు. నిర్ణీత సమయానికి సిరిమాను జాతర పూర్తయ్యేలా సహకరించాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్టు తెలిపారు.

ఈ పర్యటనలో పైడితల్లి అమ్మవారి ఆలయ ఇ.ఓ. సుధారాణి, మునిసిపల్ కమిషనర్ శ్రీరాములు నాయుడు, ఆర్.డి.ఓ. ఎం.వి.సూర్యకళ, డి.ఎస్.పి. గోవిందరావు, ట్రాఫిక్ డి.ఎస్.పి విశ్వనాథ్, తహశీల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల

## డిసెంబర్ 9 వరకు మార్పులు, చేర్పులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రానున్న సార్వత్రిక ఎన్నికల కొరకు రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో జిల్లాలో (6 అసెంబ్లీ నియోజకవర్గాలల12,57,707 మంది ఓటర్లున్నారని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. దీనికి సంబంధించి ఓటర్ల ముసాయిదా జాబితా (డ్రాఫ్ట్ రోల్) ఆయన విడుదల చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9వ తేదీ వరకూ ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు అవకాశం ఉందన్నారు. ఈరోజు నుండి డిసెంబర్ 12 వరకు 45 రోజలపాటు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఫిర్యాదుల కోసం నవంబర్ 4,5 అలాగే డిసెంబర్ 2,3వ తేదీలు శని ఆదివారాలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవెల్ అధికార్లతో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 12వ తేదీ వరకూ వచ్చిన ఫిర్యాదులు పరిశీలన పూర్తి చేసి, డిసెంబర్ 26వ తేదీ నాటికి వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. జనవరి 1వ తేదీ నాటికి పరిశీలన పూర్తి చేసి ఓటర్ల జాబితా తుది ప్రచురణ 5వ తేదీన చేపడతామని తెలిపారు. మృతి చెందిన వారి, ఓట్ల తొలగింపు, స్థానికంగా నివాసం లేకపోవడం తదితర వాదనలను, అభ్యర్థనలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ సారి 68,469 ఓట్లను తొలగించినట్లు తెలిపారు. ప్రతీ 1000 మంది జనాభాలో 736 మంది ఓటర్లున్నారని, సర్వీసు ఓ టర్ల సంఖ్య 3950 ఉందని చెప్పారు. ఓటర్లుగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందేలా బిఎల్వో స్థాయి నుంచి చర్యలు చేపడతామని, దీని కోసం అన్ని వర్గాలు సమన్వయంతో సహకరించాలని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరిస్తామన్నారు. బిఎల్వోస్థాయి నుంచి ఎఈఆర్వో, ఈఆర్వో స్థాయిలో ఫిర్యాదుల పరిష్కారానికి వ్యక్తిగతంగా ఐదు కంటే ఎక్కువ ఫిర్యాదులను అంగీకరించబోమని స్పష్టం చేసారు.

ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు బుద్ధ నాగ జగదీశ్వర్ రావు (టిడిపి) గొర్లె సూరిబాబు (వైయస్సార్సీపి) ద్వారపు రెడ్డి పరమేశ్వరరావు (బిజెపి) కొణతాల హరినాధ బాబు (ఆప్ ఆద్మీ) రుత్తల శంకర్రావు (సిపిఎం) ఎలక్షన్ సూపరింటెండెంట్ లక్ష్మీదేవి డిటి రవికుమార్ ఎన్ఏ తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి గ్రామంలో రామాయణం జీవన సంస్కారాన్ని నేర్పే మహాకావ్యం అని స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. శనివారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయ ఆవరణలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలలో నరేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వాల్మీకి చిత్రపటానికి జ్యోతి వెలిగించి పూలమాలతో నివాళు లర్పించారు. నరేష్ మాట్లాడుతూ సంస్కృత భాషలో రామాయణాన్ని రచించి ప్రజల హృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న మహనీయుడు వాల్మీకి అన్నారు. అమ్మానాన్నల అనురాగం, పుత్రులపై అభిమానం, అన్న దమ్ముల అనుబంధం, ధర్మఫలం, స్నేహఫలం, గురుభక్తి, శిష్యానురక్తి మొదలైన జీవిత పార్శ్వాలెన్నిటినో మన ప్రజలకు రామాయణము ద్వారా అందించారన్నారు. వాల్మీకి రచనలలో ఆర్ద్రత, నిజాయితీ వంటివి ఉట్టిపడేలా రచనలు చేశారని, వాల్మీకి అసలు పేరు ప్రాచేతనుడని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, మండలవిద్యాశాఖ సిబ్బంది ఝాన్సీ, శివ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** మహర్షి వాల్మీకి జయంతి శనివారం ఘనంగా జరిగింది. కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా బిసి సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, వాల్మీకి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్‌డి అనిత పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి అనిత మాట్లాడుతూ, రామాయణం వంటి మహా గ్రంథాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి చిరస్మరణీయులని కొనియాడారు. రామాయణం మన జీవన విధానానికి ఒక మార్గమని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ధర్మమే గెలుస్తుందని చెప్పడానికి



రామాయణం ఒక నిదర్శనమని అన్నారు. నేటి తరంలో పుస్తక పఠనం తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు రామాయణం, మహాభారతం లాంటి గొప్ప గ్రంథాలను, వారికి అర్థమయ్యే భాషలో అందించాల్సిన అవసరం ఉందన్నారు. బిసి హాస్టళ్ల విద్యార్థులకు ఇలాంటి పుస్తకాలను సరఫరా చేయాలని సూచించారు. ఇలాంటి గొప్ప గ్రంథాలను చదవడం ద్వారా మంచి చెడుల విచక్షణ కలుగుతుందని డిఆర్ఓ అన్నారు. జిల్లా బిసి సంక్షేమాధికారి యశోధనరావు, బోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పువ్వల వెంకటరావు మాట్లాడుతూ, వాల్మీకి చరిత్రను, అతని గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో రెడ్డిక సంక్షేమ సంఘం డైరెక్టర్ భాస్కరరెడ్డి, ఎబిసిడబ్ల్యూఓలు శ్యామలాకుమారి, రాజులమ్మ, బిసి వసతిగృహ సంక్షేమాధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒవైసీ సోదరులకు రాజాసింగ్ సవాల్

**హైదరాబాద్:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బీజేపీ తొలి జాబితాలోనే టికెట్ ఖరారైన సంగతి తెలిసిందే. ఆయనపై ఉన్న నిషేధాన్ని చివరి క్షణంలో ఎత్తేసిన బీజేపీ హైకమాండ్ మరోసారి ఆయనకు టికెట్ ఇచ్చింది. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారాన్ని రాజాసింగ్ ముమ్మరం చేశారు. ఈరోజు గోషామహల్‌లో ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒవైసీ సోదరులపై ఆయన విమర్శలు గుప్పించారు. గోషామహల్ నియోజకవర్గంలో ఎంఐఎం ఎందుకు తన అభ్యర్థిని నిలబెట్టలేదని ఆయన ప్రశ్నించారు. అసదుద్దీన్ ఒవైసీకి దమ్ముంటే తనపై పోటీ చేయాలని సవాల్ విసిరారు. 'నీవు పోటీ చేయకపోతే నీ తమ్ముడు అక్బరుద్దీన్‌ను నిలబెట్టు' అంటూ రాజాసింగ్ ఛాలెంజ్ చేశారు.

# ప్రమాదాలకు గురవుతున్నా పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): చోడవరం నుండి నర్సీపట్నం వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్ పూర్తిగా గోతులు పడిపోయి ప్రతిరోజు ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నా ఆర్ అండ్ బి అధికారులు ఇంటికి పరిమితం అయిపోయి నెలకు లక్షల్లో జీతాలు తీసుకుని రోడ్డు పరిస్థితి పట్టించుకునే పరిస్థితిలో లేరు. స్థానిక శాసనసభ్యుడు ప్రచారాలకు పండగలకు, ఆర్భాటాలకు, పరిమితం అవుతున్నారు. తప్పితే రోడ్లు గూర్చి పట్టించుకునే పరిస్థితి లేదని కూలిపోయిన కల్వర్టులకు రక్షణ గోడలు నిర్మించాలని, ఎన్నో సందర్భాల్లో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నాలో నిరసనలు చేసిన అధికారులు గానీ స్థానిక శాసనసభ్యులలో గానీ చలనం లేకపోవడం చాలా దుర్మార్గమని వాపోయారు. ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నా పట్టించుకునే పరిస్థితి లేదని ఆర్ అండ్ బి కార్యాలయం ఖాళీ కుర్చీలకే పరిమితం అవుతూ సంవత్సరానికి ఒకసారి ఆర్ అండ్ బి కార్యాలయం దుమ్ము ధూళి తుడుచుకోవడానికి తెరవడం జరుగుతోందని విమర్శించారు. కనీసం గోతులు పడిన దగ్గర కానీ కల్వర్టుల దగ్గర గానీ హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం వల్ల నిరంతరం ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారని బాధపడ్డారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యుడు మరియు అధికారులు వెంటనే చర్యలు చేపట్టకపోతే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసిన అవసరం ఏర్పడుతుందని, అదే సందర్భంలో ఏదైతే ప్రమాదాల గురవుతున్న ప్రయాణికులకు నష్ట పరిహారం చెల్లించవలసిన అవసరం ఉందని, లేకపోతే రానున్న కాలంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సిన అవసరం ఏర్పడుతుందని కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని, ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సభ్యుడు అప్పలరాజు హెచ్చరించారు.

# పార్వతీపురం మన్యంలో రోడ్డుపై గుంత కారణంగా వీఆర్వో మృతి

సాలూరు: పాలకుల నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపంగా మారుతోంది. నాలుగు న్నరేళ్లుగా రహదారుల అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో గుంతల దారుల్లో ప్రమాదాలకు గురై పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో మృతుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నుంచి మామిడిపల్లి వెళ్లే దారిలోని గుంతలు 15 రోజుల్లో ఇద్దరి ప్రాణాలను బలితీసుకున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం సాలూరు మండలం శంబర గ్రామానికి చెందిన గంట జమ్మయ్య (40) తుండ పంచాయతీ వీఆర్వోగా పనిచేస్తున్నారు. శుక్రవారం ద్విచక్ర వాహనంపై సాలూరు తహసీల్దారు కార్యా లయానికి బయలుదేరారు. జనవరి వలస అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో రోడ్డుపై ఉన్న గుంతను తప్పించే క్రమంలో బైకుబోల్తా పడింది. రోడ్డును బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు 108 వాహనంలో సాలూరు ఏరియా ఆసుపత్రికి తరలిం చారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యు లు తెలిపారు. 'సాలూరులో ఆఫీసు మీటింగ్ ఉంది. వెళ్లొస్తానమ్మా' అంటే 'భోజనం క్యారేజీ కట్టి నాన్నకు ఇచ్చాను. ఇంటి నుంచి బయలుదేరిన గంట వ్యవధిలోనే రోడ్డు ప్రమాదంలో నాన్న మృతి చెందారని ఫోన్ వచ్చింది' అంటూ జమ్మయ్య కుమార్తె పల్లవి విలపించింది. ఎప్పటిలాగే తలకు హెల్మెట్ పెట్టుకుని వెళ్లినా గోతుల రూపంలో మృత్యువు నా భర్త ప్రాణం తీసిందని భార్య ముత్యాలమ్మ గుండెలవిసేలా రోదించారు. కుమారుడు నోమిత్ పరిస్థితి దయనీయంగా మారింది.



జన పరివలస వద్ద రహదారిపై గుంత కారణంగా ప్రమాదానికి గురై మరణించిన వీఆర్వో జమ్మయ్య

ఇదే రోడ్డులో ఈనెల 10న జరిగిన ప్రమాదం కారణంగా బొడ్డవలసకు చెందిన లారీ డ్రైవర్ ఎం.వి.సురేశ్ మృతిచెందారు. అతడి మృతితో భార్య, ఇద్దరు పిల్లలు దిక్కులేని వారయ్యారు. ప్రమాదానికి కారణమైన గోతులను అధికారులు పూడ్చకపోవడంతో స్థానికులే సిమెంటుతో పూడ్చారు.

# స్నేహితుడంటే

అమ్మ అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే ఏకైక పదం స్నేహం.

స్నేహం అనేది ఆ దేవుడిచ్చిన గొప్ప వరం. అమ్మా, నాన్న, అక్క, తమ్ముడు, చెల్లెలు, అన్న మొదలైన బంధాలను ఆ దేవుడే సృష్టించి ఇచ్చినా స్నేహితులను మాత్రం మనల్నే ఎంచుకోమన్నాడు.

అందుకే మంచి స్నేహాన్ని సంపాదించుకుని భద్రంగా కాపాడుకుంటే అది మన జీవితాన్ని సంతోషంగా ఉంచుతుంది.

తెలుగు కవి ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి "సృష్టిలో తీయనిది స్నేహమేనోయి" అన్నారు.

మంచి స్నేహాన్ని సంపాదించుకోవడం అంత సులభం కాదు.

స్నేహం అనేది ఇలా ఉండాలి, అలా ఉండాలి అంటూ దానికి ఒక నిర్దిష్టమైన లెక్కలు, అంచనాలు ఉండవు.

మనలా ఆలోచించే, మనకు గురువులా బోధించి, దారి చూపి, తప్పు చేసినప్పుడు మందలించే వ్యక్తి నిజమైన స్నేహితుడు.

మంచి స్నేహితుల మధ్య ఎటువంటి మొహమాటాలు, రహస్యాలు ఉండవు. అవసరమైనప్పుడు నిస్సంకోచంగా తమ కష్టసుఖాలు ఒకరికొకరు పంచుకుంటారు.

కష్ట సమయంలో కలత చెందిన మనసుకి వెన్నలా చల్లదనాన్ని, ప్రశాంతతను కలిగించే దివ్య ఔషధం స్నేహం.

స్నేహం ఓ మధురమైన అనుభూతి. దీనికి వయస్సుతో నిమిత్తం లేదు. ఆటపాటలాడే బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు అందరిలోను స్నేహ భావం ఉంటుంది. స్నేహానుభూతిని అనుభవిస్తేనే తెలుస్తుంది. ఒక్కోసారి కుటుంబసభ్యులతో కూడా చెప్పుకోలేని సమస్యలను ఈ ఆత్మీయ స్నేహితులతో నిర్మొహమాటంగా చర్చించవచ్చు.

స్నేహంగా ఉన్నప్పుడు అనుమానం, కోపం, ద్వేషం కూడా దరిదాపులకు రావడానికి జంకుతాయి. స్నేహం అద్భుతమైంది. స్నేహానికి ఎల్లలు లేవు. నిజమైన మిత్రులకు మించిన ఆస్తి లేదు.

మంచి స్నేహం వ్యక్తి వికాసానికి బాటలు వేస్తుంది. మిత్రుడు తోడుంటే ఆయుధం ధరించినంత ధైర్యంగా ఉంటుంది. ప్రతి వ్యక్తి జీవితంలోను విలువైన స్నేహాన్ని జీవితాంతం నిలుపుకునే ప్రయత్నం చేయాలి.

'స్నేహానికన్న మిన్నా లోకాన లేదురా...' అన్నట్లు ఆ విలువైన బంధాన్ని అపురూపంగా కాపాడుకోవాలి.

# గాజాలో తీర్మానంపై ఓటింగ్‌కు దూరంగా భారత్



ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో గాజా స్ట్రిప్‌లో బాధితులకు ఎలాంటి అవరోధం లేకుండా సహాయ కార్యక్రమాలు చేపట్టాలనే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితిలో ప్రతిపాదించిన మానవతావాద సంధి తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. ఉగ్రవాద సంస్థ హమాస్ పేరును ఈ తీర్మానంలో ప్రస్తావించకపోవడమే ఇందుకు కారణమని భారత్ స్పష్టమైన వైఖరిని తెలియజేసింది.ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో గాజా స్ట్రిప్‌లో ఎలాంటి అవరోధాలు లేకుండా సహాయ కార్యక్రమాలకు అవకాశం ఇవ్వాలని కోరుతూ జోర్డాన్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. బంగ్లాదేశ్, మాల్దీవులు, పాకిస్థాన్, రష్యా, దక్షిణాఫ్రికా సహా 40కిపైగా దేశాలు మద్దతుగా నిలిచాయి. పౌరుల రక్షణ. చట్టపరమైన, మానవతా బాధ్యతలకు సమర్థన్న అనే పేరిట ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి అనుకూలంగా 120 దేశాలు, వ్యతిరేకంగా 14 దేశాలు ఓటువేశాయి. 45 దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. భారత్‌తోపాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్, ఉక్రెయిన్, యూకేతోపాటు పలు దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి.

జోర్డాన్ రూపొందించిన ఈ తీర్మానంలో ఎక్కడా మిలిటెంట్ గ్రూప్ హమాస్ ప్రస్తావన లేదు. ఈ విధంగా హమాస్ పేరు చేర్చకపోవడంపై అగ్రరాజ్యం అమెరికా కూడా మండిపడింది. చెడును విస్మరించడమేనని వ్యాఖ్యానించింది. ఇక ఈ తీర్మానంలో సవరణ చేయాలంటూ కెడనా ప్రతిపాదించింది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లో జరిగిన హమాస్ ఉగ్రవాద దాడులను, అమాయకులను బందీలుగా మార్చుకోవడాన్ని నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తున్నట్టు పేర్కొన్న పేరాను జత చేయాలని సూచించింది. కాగా అక్టోబరు 7న పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ గ్రూప్ ఉగ్రమూకలు ఇజ్రాయెల్‌లోకి చొరబడి 1,400 మందికిపైగా అమాయకులను హతమార్చిన విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారంగా హమాస్‌పై ఇజ్రాయెల్ భీకరంగా ప్రతీకార దాడులు చేస్తోంది.

# 'బుక్ మై ఎమ్మెల్యే' అంటూ వాసుపల్లి గణేష్‌పై పోస్టర్స్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ దక్షిణ ఛైర్మన్‌ల పోస్టులు, పార్టీ పదవులు అమ్మబడును అని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌పై మరోసారి అర్థం వచ్చేటట్లు పోస్టర్లు వెలిశాయి. డీలర్స్ పోస్టర్స్ వెలిశాయి. పోస్టులు అమ్ముకుంటున్నారని ఎవేలబుల్ 40 శాతం కమీషన్ అంటూ పోస్టర్లలో దక్షిణ నియోజక వర్గం వ్యాప్తంగా పోస్టర్లు రాతలు ఉన్నాయి. అయితే వీటిని గమనించిన వేయండంతో తీవ్ర కలకలం రేగింది. బుక్ మై ఎమ్మెల్యే అనుచరులు పోస్టర్లను తొలగించారు. ఎమ్మెల్యే అంటూ టిడ్కో ఇళ్ళు, దేవాలయాలు అయితే ఈ వ్యహారంపై అటు ఎమ్మెల్యే గానీ, ఆయన అనుచరులు గానీ ఇంకా స్పందించలేదు. గతంలో కూడా ఇదేవిధంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌పై పోస్టర్లు వెలిసిన విషయం తెలిసిందే. టీడీపీలో గెలిచిన గణేష్ కుమార్ ఆ తరువాత వైసీపీ కండువా కప్పుకున్నారు. చాలా కాలంగా వాసుపల్లి గణేష్‌తో వైసీపీలోని మరో వర్గం విభేదిస్తూ వస్తోంది. మరి ఈ పోస్టర్ల వెనుక ఎవరు ఉన్నారో తెలియాల్సి ఉంది.



# భారత్-పాక్ దళాల మధ్య 8 గంటల పాటు ఘర్షణ



శ్రీనగర్ : జమ్మూలోని అర్నియా సెక్టార్‌లో భారత్-పాకిస్థాన్ దళాల మధ్య సుమారు 8 గంటల పాటు ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణతో సరిహద్దు గ్రామాల ప్రజలు భయాందోళనతో గడిపారు. ఈ ఘర్షణలో కానిస్టేబుల్ బసవ రాజ్‌కు స్వల్ప గాయాలయ్యాయని బిఎస్‌ఎఫ్ ప్రతినిధి తెలిపారు. పాక్ కాల్పుల్లో అర్నియా పట్టణంలో రజినీ దేవి అనే సాధారణ మహిళ గాయపడ్డారని, అంతకు మించిన నష్టం జరగలేదని, అయితే సామగ్రికి నష్టం వాటిల్లిందని తెలిపారు. రాత్రి 8 గంటలకు పాకిస్థాన్ వైపు నుంచి కాల్పులు, మోర్టార్ షెల్స్‌తో దాడితో ఈ ఘర్షణ ప్రారంభమైంది. ఈ దాడిలో పౌరుల ఇళ్ల, పంటలు దెబ్బతిన్నాయి.

# 1920లో వెలసిన ఎఐటియుసి

భారతదేశంలో స్వాతంత్ర్యానికి ముందే కార్మికులు సమస్యల పరిష్కారానికి, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేందుకు 1920లో స్థాపించిన ఏఐటీయూసిది ఉజ్వల చరిత్ర. అమెరికాలోని చికాగో నగరంలో 1886 మే నెలలో 8గంటల పని దినం కోసం కార్మికులు సమ్మె చేశారు. దానికి 24 ఏళ్ళ ముందే భారతదేశంలోని హౌరా రైల్వే స్టేషన్లకు సంబంధించిన పారిశ్రామిక కార్మిక సమ్మె 1862 ఏప్రిల్, మే నెలల్లో జరిగింది. 1200 మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. 1823 లో కలకత్తా పల్లకీ బోయీలు, 1853లో నదిపై సరకులు రవాణా పోర్టర్లు, 1862లో ఎద్దుల బండ్లు తోలేవారు కలకత్తాలో సమ్మెల నుండి 1905లోనే బెంగాల్ ప్రెస్ వర్కర్స్ యూనియన్ ఏర్పడి సమ్మెలు చేశాయి. 1906లో ఇండియన్ టెలిగ్రాఫ్ అసోసియేషన్- కలకత్తా, బోంబే పోస్టుమెన్స్ యూనియన్-1907 వంటి కార్మిక సంఘాలు ఏర్పడిన చరిత్రమనది.

బాల గంగాధర తిలక్ ఇంగ్లండులో ఉన్నప్పుడు బ్రిటీష్ ట్రేడ్ యూనియన్స్ లేబరు పార్టీలతో సంబంధాల వల్ల కార్మికవర్గంపై విశాల దృక్పథం అలవర్చుకున్నాడు. బొంబాయి తిరిగి వచ్చి కార్మికోద్యమాన్ని నిర్మించాడు. తిలక్ కార్మిక సంబంధాలు, శ్రమ జీవులను సంఘటితం చేయాలనే ఆలోచనల నుండి ఏఐటీయూసీ ఆవిర్భవించింది. 1920 ఆగస్టు 22న దీని నిమిత్తం బొంబాయి సభ ఏర్పాటు చేశారు. కాని ఆగస్టు 1న తిలక్ మరణించటంతో అక్టోబరు31 నుంచి నవంబరు 2 వరకు ఏఐటీయూసీ వ్యవస్థాపక లాలా లజపతిరాయ్ అధ్యక్షతన బొంబాయిలో జరిగింది. జాతీయోద్యమ నాయకులు, కార్మిక ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు ఈ సభలో పాల్గొన్నారు. సభకు ముందు బొగ్గు గనుల పాలిత (బీహారు)లో 1921 నవంబరు 30న జరిగింది. ఈ సభలో సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానం దివాన్ చమన్‌లాల్ ప్రతిపాదించగా ఆమోదించడమైంది. ఈ సభలో ఒక నిర్మాణ స్వరూపం ఏఐటీయూసీకి ఏర్పడిరది. భారత దేశంలో సోషలిస్టు రాజ్యస్థాపన, దేశ స్వాతంత్ర్యం, వర్గ దృక్పథంతో కార్మిక హక్కుల సాధన, అంతర్జాతీయ కార్మిక సంఘీభావం, కార్మికులను స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధంచేయటం లక్ష్యాలుగా ప్రకటించారు. 1917 రష్యన్ విప్లవ ప్రభావం, 1919 కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ ప్రభావం, పెట్టుబడీదారీ దేశాలలో శ్రామిక విముక్తి పోరాటాలు, 1929 ఆర్థిక మాంద్యం పరిస్థితులు, పెట్టుబడిదారులు అత్యాశతో కార్మికుల జీతాలు తగ్గించటం, కార్మికులపై దాడులు, ఉపాధి క్షీణత, ఆర్థిక వ్యవస్థ బలహీనపడటం వంటి అంశాలు భారత కార్మికవర్గాన్ని ప్రభావితం చేశాయి. ఏ.ఐ.టీ.యూ.సీ. ఏర్పడిన తరువాత దేశవ్యాపితంగా పెద్ద సంఖ్యలో కార్మికసంఘాల నిర్మాణం జరిగి తమ హక్కుల సాధనకు కార్మికులు దీర్ఘకాలిక సమ్మెలు చేశారు. జంషెడ్‌పూర్‌లోని టాటా ఇనుము ఉక్కు కర్మాగారంలో 1922 సెప్టెంబరు 19 నుంచి అక్టోబరు 23 వరకు సమ్మె జరిగింది. సూరత్‌లొని మూడువేల మంది కార్మికులు బోనస్‌కై సమ్మె చేశారు. 200 మందిని ఉద్యోగాల నుండి తొలగించారు. అహ్మదాబాద్ 56 మిల్లులలోని 43 వేల మంది వేతనాలలో 20 శాతం కోతకు నిరసనగా రెండు నెలల పాటు సమ్మె చేశారు. 24 లక్షల పని దినాల నష్టం జరిగింది. 16 శాతం కోతతో ఒప్పందం జరిగింది. 1924 జనవరి 17 నుండి రెండు నెలలపాటు బాంబాయి టెక్సటైల్ కార్మికులు లక్షా 60వేలమందితో సమ్మె చేశారు. ఈ సమ్మె రక్తసిక్తం అయ్యింది. వేతనాలలో ఆహార అలవెన్సులలో కోత విధించారు. 1925 సెప్టెంబరులో తిరిగి సమ్మెచేసి కోర్కెలు సాధించుకున్నారు. 1923 సమ్మె తర్వాత 'గిర్ని సంఘ కాంగార్' స్థాపించడమైంది. 1926లో బొంబాయి టెక్స్‌టైల్ లేబరుసంఘ్ స్థాపించారు. 1926 ట్రేడ్‌యూనియన్ల రిజిస్ట్రేషన్ ప్రకారం ఇది మొట్టమొదటి రిజిష్టర్డు ట్రేడ్ యూనియన్. 1928 సమ్మె తర్వాత జౌళి కార్మికుల పోరాట సంస్థ 'గిర్ని కాంగార్ యూనియన్' ఏర్పడిరది. 1920 నుండి 25 వరకు సాగిన కార్మిక పోరాటాల ఫలితంగా ప్రభుత్వం "వర్క్‌మెన్స్ కాంపెన్సేషన్ యాక్టు-1923', ట్రేడ్ యూనియన్స్ యాక్టు-1926 తీసుకు వచ్చింది. 1925 డిసెంబరు 25న భారత కమ్యూనిస్టు పార్టీ కాన్పూరులో స్థాపించడమైంది. అప్పటినుండి కమ్యునిస్టులు ట్రేడ్ యూనియన్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టిపెట్టారు. కమ్యునిస్టుల ప్రాధాన్యం కార్మికవర్గంలో పెరిగి దేశవ్యాప్తంగా బ్రహ్మాండమైన కార్మిక సమ్మెలు జరిగారు. 1927 ఫిబ్రవరి 3న బొంబాయిలో 30 వేలమంది కార్మికులు సైమన్ వ్యతిరేక ప్రదర్శన చేశారు. నికృష్ట జీతాలు, కార్మికులపై దాడులు, రిట్రెంచ్ మెంట్లు, యూనియన్ల గుర్తింపు, కనీసవేతనం, యూరోపియన్ అధికార వివక్షకు వ్యతిరేకంగా కనీవినీ ఎరుగని రీతిలో సమ్మె పోరాటాలు జరిగాయి. 1927 ఫిబ్రవరిలో బెంగాల్ - నాగపూర్ రైల్వే కార్మికుల సమ్మెలో 26 వేలమంది పాల్గొన్నారు. 40 మంది కార్మికులు బులెట్లు, బాయ్‌నెట్ల వల్ల గాయపడ్డారు. ఈస్టిండియా రైల్వే కార్మికులు - కలకత్తా సమ్మెలో ఇద్దరు కార్మికులు కాల్పులలో చనిపోయారు. 1928 జులైలో దక్షిణ భారత రైల్వే సమ్మెలో కార్మికులు వీరోచితంగా ప్రభుత్వ సాయుధ దళాలను ప్రతిఘటించారు. గ్రేట్ ఇండియన్ పెనిన్సులర్ రైల్వేలో ఇద్దరు కార్మికులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. నిజాం గారెంటెడ్ స్టేట్ రైల్వేలో కూడా సమ్మె జరిగింది. 1928 బొంబాయి జౌళి కార్మికుల ప్రథమ సార్వత్రిక సమ్మె జరిగింది. "రేషనల్కైజేషన్ స్కీం" వ్యతిరేకిస్తూ ఆరు నెలలు ఈ సమ్మె సాగింది. ఈ సమ్మె గిర్ని కాంగార్ యూనియన్ స్థాపనకు దారితీసింది. 1929లో 29 రోజుల పాటు మరో సమ్మె జరిగింది. అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. 1928-29లో బెంగాల్ జనపనార కార్మికుల మొదటి సమ్మె జరిగింది. జనపనార పరిశ్రమ బ్రిటీష్ పెట్టుబడిదారులకు అపార లాభాలను తెచ్చిపెట్టింది. కానీ కార్మికులు కడు దయనీయస్థితిని అనుభవించారు. తాతా ఇనుము ఉక్కు కర్మాగారంలో 1928 ఏప్రియల్ 18 నుండి సెప్టెంబరు మధ్య వరకు సమ్మె జరిగింది. మహాత్మాగాంధీ ఒప్పందం కుదిర్చినా కార్మికులకు సంతృప్తి కలగలేదు. సమ్మెచేస్తున్న కార్మికులను డిస్మిస్ చేశారు. తర్వాత సుభాష్ చంద్రబోసు ఒప్పందం కుదిర్చినా కార్మికులు తృప్తి పడలేదు. 1929 మార్చిలో బొంబాయి కార్మికుల సార్వత్రిక సమ్మె జరిగింది. 31 మంది ట్రేడ్ యూనియన్, రైతు నాయకులను అరెస్టుచేసి ప్రభుత్వం మీరట్ కుట్రకేసు బనాయించింది. నాల్గున్నర సంవత్సరాలు విచారణజరిపి, పలువురికి ద్వీపాంతర శాశ్వత కఠిన కారాగారశిక్ష విధించారు. కమ్యూనిస్టు భావాల వ్యక్తిని నిరోధించి, ట్రేడ్‌యూనియన్ల శక్తిని తగ్గించే ప్రయత్నం ప్రభుత్వం చేసింది, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో బ్రహ్మాండమైన కార్మిక పోరాటాలు జరిగాయి. ఈ కాలంలో కార్మికనేతల పరిస్థితి బాగా దిగజారిపోయింది. పనిగంటలు పెంచి, జీతాలు తగ్గించారు. యంత్రాల వేగం పెంచారు. టీ తోట కార్మికులతో బానిసల్లా పనిచేయించారు. పెట్టుబడి దారులు లాభాలు దండుకున్నారు. బొంబాయి, కన్నూరు, కలకత్తా, బెంగుళూరు, జంషెడ్ పూర్, ధనాబాద్, నాగపూరు, మద్రాసు, అస్సాంలో దేశమంతా కార్మిక సమ్మె పోరాటాలు జరిగాయి. క్విట్ ఇండియా ఉద్యమంలో, నావికా తిరుగుబాటులో బొంబాయి వీధులు రక్తసిక్తం అయ్యాయి. 1947 స్వాతంత్ర్యానంతరం పాలకుల పెట్టుబడిదారీవర్గ అనుకూల విధానాలకు నిరసనగా కార్మికులను జైళ్ళకు పంపారు. 1960 జూల్కెలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె జరిగింది. ఈ సమ్మెలో జరిగిన పోలీసు కాల్పులలో పెక్కుమంది చనిపోయారు. 20 వేలమందిని అరెస్టు చేశారు. కార్మికుల హక్కులు హరించేందుకు వివిధచట్టాలు మార్చివేశారు. బ్యాంకుల జాతీయకరణను ఏఐటీయూసీ పోరాడి సాధించింది. 1981 నుండి దేశంలో ఐక్య కార్మికోద్యమానికి బీజాలు పడ్డాయి. 1991 ఆర్థిక సంస్కరణలకు నిరసనగా ఐక్యకార్మి కోద్యమం విస్తరించింది. 20 దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలు జరిగాయి. నూతన ఆర్థిక విధానాలు, సమ్మె హక్కుకై సమ్మె వంటి పోరాటాలు జరిగాయి. 2014 నుండి మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు సాగుతున్నది. ఈ అన్ని పోరాటాలలో ఏఐటీయూసీ ఒక సమరశీల చోదకశక్తిగా పని చేస్తున్నది. ఏఐటీయూసీ 104 ఎళ్ళ ఉజ్వల చరిత్రలో ఎన్నో మరుపురాని ఘట్టాలు ఉన్నాయి. అశేష త్యాగాలు ఉన్నాయి. భారతదేశంలోని ఏఐటీయూసీ ప్రభావానికి లోనుగాని కార్మిక వ్యవస్థ ఏదీ లేదంటే అతిశయోక్తి కాదు. 104వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కార్మిక లోకానికి శుభాకాంక్షలు.

# నేడు ఉచిత కంటి పరీక్షలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ కళ్యాణ మండపంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సమక్షంలో నేటి ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. కావున పరవాడ మండలం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# ముకేశ్ అంబానీకి మరోసారి బెదిరింపులు
## రూ.20 కోట్లు ఇవ్వాలని డిమాండ్



ముంబయి: ప్రముఖ పారిశ్రామిక వేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీకి మరోసారి బెదిరింపులు రావడం కలకలం రేపింది. అంబానీ కంపెనీకి చెందిన ఓ ఈ-మెయిల్ ఐడీకి గుర్తు తెలియని వ్యక్తి నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. "మా దగ్గర మంచి షూటర్లున్నారు. రూ.20కోట్లు ఇవ్వకపోతే చంపేస్తాం" అని ఆ మెయిల్‌లో ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు.

దీంతో, ముకేశ్ అంబానీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన ముంబయి గామ్‌దేవీ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. షాదాబ్ ఖాన్ అనే వ్యక్తి నుంచి ఆ బెదిరింపు మెయిల్ వచ్చినట్లు గుర్తించారు. అతడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గతేడాది కూడా అంబానీ కుటుంబానికి ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. 2022 ఆగస్టు 15వ తేదీన ఓ వ్యక్తి రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న హర్‌కిసాన్ దాస్ ఆస్పత్రికి బెదిరింపు ఫోన్ వచ్చింది. ఆసుపత్రిని పేల్చేస్తామని, అంబానీ కుటుంబాన్ని చంపేస్తామని నిందితుడు బెదిరించాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ఓ వ్యక్తిని అరెస్టు చేశారు.

# ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో ......!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)



నూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

ఏ పార్టీలోను పనిచేసినా చరిత్ర లేనివారిని, పార్టీ భావజాలం నరనరాల్లో జీర్ణించుకున్నవారిని మాత్రమే పార్టీ నిర్ణయాత్మక పదవులలో నియమించాలి. ఇటువంటి తప్పులను సరిదిద్దుకున్నప్పుడే రాష్ట్రంలో కమలం వికశించేది.

ఏది ఏమైనా ప్రజాస్వామ్య దేశంలో రాజకీయ పార్టీల పుట్టుక, వాటి సిద్ధాంతాలు, పార్టీ ప్రారంభకులు, పార్టీలో నాయకత్వం, పార్టీలో ప్రజాస్వామ్య విలువలు, పార్టీ పనితీరు, పార్టీ లక్ష్యాలు ప్రతీ ఓటరుకు అర్థమయినప్పుడు మాత్రమే ఓటు వేసే ఓటరు అవగాహనతో ఓటు వేయగలుగుతాడు.

అలాగే ఏ పదవికి ఎన్నిక జరుగుతోంది, ఆ పదవికి ఎన్నికయ్యే వ్యక్తి నిర్వర్తించవలసిన విధులు, బాధ్యతలు ప్రతి ఓటరుకు తెలిసినప్పుడే ఆ పదవికి పోటీపడే వ్యక్తులలో అర్హులెవరో నిర్ణయించుకునే అవగాహన ఓటర్లకు ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితులు ఉన్నప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం, పరమార్థం.

అటువంటి అవగాహన లేనప్పుడు ప్రలోభాలకు, సంకుచిత అంశాలకు ప్రాధాన్యత పెరిగి అసమర్థ నాయకులు అధికార పీఠంపై కూర్చోవడం జరుగుతుంది.

దురదృష్టవశాత్తూ మన దేశంలో చదువుకున్న మేధావులకు సైతం పార్టీల చరిత్ర, సిద్ధాంతాలు, పుట్టుక, పనితీరు తెలియకపోవడం ఆశ్చర్యకరం. అటువంటప్పుడు సామాన్య మరియు చదువులేని ఓటర్లు ఏమిచూసి ఓట్లు వేస్తున్నారనేది మనమంతా చూస్తూనే ఉన్నాం. అందుకేనేమో నోటుకు, కోటరుకు, బిర్యాని ప్యాకెట్‌కు ఓటు అమ్ముడుపోతోంది.

ఇప్పుడు మన రాష్ట్రంలో పరిస్థితి ఇంకా దిగజారిపోయింది. చదువుకున్నవారు, మంచిస్థితిలో ఉన్నవారు కూడా నోట్లకు అమ్ముడు పోతున్నారంటే ఆశ్చర్యం కలగకమానదు. కానీ! ఇది నిజం. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్.ఎల్.సి. ఎన్నికల్లో కూడా డబ్బు, మద్యం, గిఫ్టులు ప్రభావం చూపుతుండటం నిజంగా ప్రజాస్వామ్యానికే తలవంపులు.

ఏఏ రాజకీయ పార్టీలు ఎలా ఆవిర్భవించాయి? ఆ పార్టీ ప్రారంభకులు ఎవరు? అయా పార్టీలను ప్రారంభించిన వ్యక్తుల యొక్క వ్యక్తిత్వం ఏమిటి? వారి జీవన విధానం ఏమిటి? వారు ఏ సైద్ధాంతిక లక్ష్యాలతో పార్టీలను ప్రారంభించారు అన్న విషయాలు దేశప్రజలకే కాదు ఆ పార్టీల కార్యకర్తలకు, ముఖ్య నాయకులకు కూడా తెలియకపోవడం చూస్తే ఎంత గుడ్డిగా మన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ నడుస్తున్నదో అర్థమవుతుంది.

మన దేశంలో విద్యావ్యవస్థ ఎంత అస్తవ్యస్తంగా ఉందో ఈ ఒక్క ఉదాహరణతో అర్థం చేసుకోవచ్చు. విద్య యొక్క లక్ష్యాలలో ఒకటి ఉత్తమ పౌరులను తయారు చేయడం. తద్వారా పౌరుడుగా తన ఓటును సద్వినియోగం చేయడం. మంచి ప్రభుత్వాలను ఎన్నుకోవడంపై అవగాహన వారిలో ఏర్పడుతుంది. అందుకే పాఠశాల స్థాయిలో పౌరశాస్త్రం ప్రవేశ పెట్టబడింది.

కానీ! దురదృష్టవసాత్తు వాస్తవాలు మన పాఠ్యపుస్తకాలలో పొందుపరచబడలేదు. అలాగే మన చదువులు పరీక్షలకు సర్టిఫికెట్‌లు సాధించడానికే పరిమితమైపోయాయి. దీని పర్యవసానంగా ఉన్నత చదువులు చదువుతున్నా, ఉన్నత ప్రభుత్వ, ప్రైవేటు కొలువుల్లో ఉద్యోగాలు చేస్తున్నా, వ్యాపారాలు, పరిశ్రమలు నడుపుతున్నా కూడా దేశం గురించి, ప్రజాస్వామ్యం గురించి, రాజకీయ వ్యవస్థ, పరిపాలనా అంశాల గురించి కనీస అవగాహన కూడా ఉండటం లేదు.

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన నాయకులు దేశాన్ని ప్రజాస్వామ్య దేశంగా ప్రకటించారు. ఒక రకంగా చెప్పాలంటే స్వాతంత్ర్యానికి పూర్వమే బ్రిటీష్ ప్రభుత్వం మన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసింది. బ్రిటిష్ పరిపాలన ఆధారంగానే మనదేశ రాజ్యాంగాన్ని రూపొందించారనడం అతిశయోక్తికాదు. ఎందుకంటే స్వాతంత్ర్యానికి పూర్వమే బ్రిటీష్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించి మన దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

స్వాతంత్ర్యానికి పూర్వమే కొన్ని రాజకీయ పార్టీలు ఏర్పడితే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనేక రాజకీయ పార్టీలేర్పడ్డాయి. అలాగే అనేక రాజకీయ పార్టీలు ఏర్పడుతూనే ఉన్నాయి.

మన దేశ రాజ్యాంగంలో పార్టీల సంఖ్యకు ఏ విధమైన పరిమితి విధించలేదు. అలాగే రాజకీయ పార్టీల ఏర్పాటుకంటూ ఏ విధమైన విధివిధానాలు,జాతి ప్రయోజనాల దృష్టిలో దేశ అవసరాలకు అనుగుణంగా రూపొందించలేదు. ఈ కారణంగా ఎవరికి తోచిన ఎజెండాతో వారు, ఎవరికి నచ్చిన సిద్ధాంతాలతో వ్యక్తిగత ఇమేజ్‌ని పెట్టుబడిగా పెట్టి పుట్టగొడుగుల్లా పార్టీలను పెట్టేస్తున్నారు. మన దేశానికి క్రొత్త సవాళ్ళను విసురుతూనే వున్నారు.

మన భారతదేశంలో భారత ఎన్నికల సంఘం ప్రకటించిన లెక్కల ప్రకారం 2022 సంవత్సరం జనవరి వరకు రిజిష్టర్ అయిన రాజకీయ పార్టీల సంఖ్య 2,858. ఇన్ని రాజకీయ పార్టీలే! ఏ దేశానికైనా ఇన్ని రాజకీయ పార్టీలు శ్రేయస్కరమా? ఈ విషయాన్ని మన రాజ్యాంగ నిర్మాతలు గుర్తించకపోవడం చాలా బాధాకరం.

ప్రస్తుతం మన దేశంలో ఉన్న పార్టీలను వాటి ఆవిర్భావం, వాటి సిద్ధాంతాలు, లక్ష్యాలు, పనితీరు ఆధారంగా మూడు రకాలుగా విభజించవచ్చు.

1. ప్రాంతీయ పార్టీలు : దేశంలో ఏదో ఒక ప్రాంతానికి లేక ఒక వర్గానికి లేక ఒక లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వంపై రాజకీయ వత్తిడి కలిగించడానికి లేక ఒక మతం ఓటర్లను లక్ష్యంగా చేసుకొని ఒక వ్యక్తి తన వ్యక్తిగత అజెండాతో ఏర్పాటుచేసిన పార్టీలనే ప్రాంతీయ పార్టీలుగా పేర్కొనవచ్చు.

ప్రాంతీయ పార్టీలన్నీ కూడా ఏవోకొన్ని సంకుచితమైన లక్ష్యాలతో ఒక వ్యక్తి తన వ్యక్తిగత ప్రాభవంతో ప్రారంభించినవే. ఈ కారణం వల్లనే ఆ పార్టీలు అన్నీ వ్యక్తి కేంద్రంగానే పనిచేస్తాయి. ఎప్పుడైతే వ్యక్తి కేంద్రంగా పనిచేస్తాయో వారి కుటుంబానికి పార్టీపై తిరుగులేని అధికారం ఏర్పడి పార్టీ వారి ప్రైవేటు ఆస్థి అయిపోతుంది. దీని కారణంగా ప్రాంతీయ పార్టీలలో ప్రజాస్వామ్య సిద్ధాంతాలు కానీ, అధికార వికేంద్రీకరణ కానీ కనిపించదు.

ప్రాంతీయ పార్టీలలో వ్యవస్థాపకులే జీవితకాల అధ్యక్షులు మరియు అధికారం వస్తే ప్రభుత్వాధినేతలు. వయస్సు, అనుభవంతో సంబంధం లేకుండా పార్టీలోను, ప్రభుత్వం లోను వారి వారసులకు మాత్రమే వంశపారంపర్య అధికారం.

(మిగతా రేపటి సంచికలో)

# కార్మికులకు బోనస్ చెల్లించాలి

ఉక్కునగరం : దసరాలోగా స్టీల్ కార్మికులకు బోనస్ చెల్లించాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్టీల్ ప్రధాన పరిపాలన భవనం వద్ద స్టీల్ సిఐటియు మిత్రపక్షాల ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం స్టీల్ సిఎమ్‌డి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ, గత సంవత్సరం కంటే అదనంగా బోనస్/ఎక్స్ గ్రేషియా చెల్లింపుతో పాటు విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులకు గత సంవత్సరం బకాయి పడ్డ రూ.9500 కూడా కలిపి చెల్లించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. యాజమాన్యం రూపొందించిన ఫార్ములాను పక్కనపెట్టి బోనస్ చెల్లింపుపై తగిన నిర్ణయం తీసుకోవాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ, స్టీల్ యాజమాన్యం బోనస్‌పై రూపొందించిన దుర్మార్గమైన ఫార్ములాకు వ్యతిరేకంగా దుర్గాపూర్ స్టీల్‌ప్లాంట్‌లో కార్మిక సంఘాలను ఐక్యపరిచి ఉద్యమిస్తున్నారని, దేశంలోని అనేక ప్లాంట్‌లో దీనికి వ్యతిరేకంగా నిరసనలు తెలియజేస్తున్నారని వివరించారు. దుర్గాపూర్‌లో నిరసన తెలుపుతున్న కార్మిక నాయకులను యాజమాన్యం సస్పెండ్ చేయడం క్షమించరానిదన్నారు. ఇదే దుర్గాపూర్‌లో 12 మంది ప్రాణాలర్పిస్తేనే ఎన్‌జెసిఎస్ ఆవిర్భవించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటువంటి బెదిరింపులకు యాజమాన్యం దిగితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి.దాస్, మిత్రపక్షాల నాయకులు డివి.రమణారెడ్డి, డి.సురేష్‌బాబు, సిహెచ్ సన్యాసిరావు మాట్లాడుతూ, కార్మికులకు హక్కుగా ఉన్న బోనస్‌పై యాజమాన్య అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు పి.శ్రీనివాసరాజు, యు.వెంకటేశ్వర్లు, మరిడయ్య, లోకేష్, డిఎస్ఆర్‌సి,మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, వి.ప్రసాద్, రాజా, పవన్‌కుమార్, మున్నయ్య, శశిరెడ్డి, కెఆర్‌కె.రాజు, మిత్రపక్షాల నాయకులు శంకరరావు, శ్రీనివాస్, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌కు విజ్ఞప్తి- ప్యాలస్ విడిచి జనంలోకి రావాలి



విజయవాడ, (విశాఖ సమాచారమ్): ముఖ్యమంత్రి జగన్‌కు విజ్ఞప్తి. ప్యాలస్ విడిచి జనంలోకి రావాలి అంటూ ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పొలాలు ఎడారులుగా మారుతున్న పరిస్థితి నెలకొందని ముఖ్యమంత్రి పొలం బాట పట్టాలని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితి వలన పొలాలు ఎండిపోయి రైతులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. పంట నష్టపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి కరువు మండలాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు తక్షణ సాయంగా లక్ష ఆర్థిక సాయం అందజేయాలన్నారు. పంట ఎండిపోయిన పొలాల రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. కేంద్రం మెడలు వంచి హోదా తీసుకువస్తామని చెప్పి, కేంద్రం ముందు సాగిలా పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన చట్టం అమలైతే హోదాతో పాటు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు వస్తాయన్నారు. రైతులను, ఆక్సిడెంట్ బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాస్తున్నామనవారు. ఓబీసీ కులగణనపై రేపు గుంటూరులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో కూడా ఓబీసీ కులగణనపై సమావేశాలు నిర్వహిస్తామన్నారు. సమావేశాలకు ఏపీసీసీ, ఏఐసీసీ నాయకులు పాల్గొంటారని గిడుగు రుద్రరాజు వెల్లడించారు.

# అధమస్థాయిలో ఆరోగ్య రంగం



ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యరంగం ధనిక దేశాలలో మినహా పేద, అభివృద్ధి చెందుతున్న దేశాలలో అధ్వాన్నంగా ఉంది. కొవిడ్10 లాంటి మహమ్మారి సంభవించినప్పుడు వైద్య చికిత్స వసతులు ఎంత దారుణంగా ఉన్నాయో మన దేశంలో స్వయంగా అనుభవించాము. మొదటిసారిగా కరోనా మహమ్మారి మాత్రమే ప్రపంచ ప్రజలంతా చవిచూశారు. దాదాపు రెండుకోట్లమంది ప్రాణాలు వదలినట్లు వెలడైన అంచనాలే మన ఆరోగ్యపరిస్థితి ఎలా ఉందో స్పష్టం చేసింది. అనారోగ్యానికి వాయు కాలుష్యం, ప్రకృతి విధ్వంసం, ఆహారం, స్వచ్ఛమైన నీరు లభ్యంగాకపోవడం ప్రధాన కారణాలు. అలాగే ప్రభుత్వాలు తగిన ప్రణాళికలు, విధానాలు రూపొందించి అమలు చేయకపోవడం కీలక అంశాలు. ప్రకృతి ధ్వంసంగాకుండా కాపాడుకోవాలన్న ఆలోచన పాలకులకు లేకపోవడం, ఒకవేళ కొందరికి ఉన్నా తగిన చర్యలు అమలు జరగకపోతే ప్రకృతి నాశనం కొనసాగి సర్వరంగాలు కలుషితమ వుతాయి. ఇందులో ధనిక, పేద దేశాల మధ్యవ్యత్యాసాలు ఎక్కువ. పారిశ్రామికరంగం గత 200సంవత్సరాల కాలంలో అపారంగా పెరిగి కాలుష్యం సర్వవ్యాప్తమైంది. ఇది ప్రజల ఆరోగ్యాలను హరించివేస్తోంది. ప్రభుత్వాలు ఆరోగ్యరంగానికి బడ్జెట్ కేటాయింపులు అధమంగా ఉంటున్నాయి. ఇటీవలకాలంలో ప్రజలకు చికిత్సలు, రోగగ్రస్థులకు అవసరమైన ఆస్పత్రులు, వైద్యులు, సేవలకు నర్సులు తగినంతమంది ఉండటంలేదు. ప్రభుత్వం ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడంలోనూ పూర్తిగా విఫలమవుతోంది. ప్రభుత్వ చికిత్ససేవలు తగినన్ని లేక, అత్యంత ఖరీద్కైన ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి అప్పులపాలవడం సర్వసాధారణమవుతుంది. ఆరోగ్యరంగం మెరుగుపరిచేందుకు వందలకోట్లు ఖర్చుచేసి అంతర్జాతీయ సదస్సులు జరుగుతున్నాయి. అత్యధిక దేశాల ఆరోగ్యమంత్రులు ఉన్నతాధికారులు పాల్గొని సుదీర్ఘచర్చలు జరిపి అమలు జరిపేందుకు తీర్మానాలు చేస్తాయి. అయితే ప్రతి సంవత్సరం సదస్సులు జరిపి కొత్తతీర్మానాలు ఆమోదించినప్పటికీ అమలులోనే అలసత్వం, తగినన్ని నిధులు సమకూర్చకపోవడం ఉంది. ఆరోగ్య రంగానికి, ప్రకృతి విధ్వంసానికి అవినావభావసంబంధం ఉంది. సర్వరంగాలు కలుషితం కావడంవల్ల వివిధ మార్గాలద్వారా ప్రజల ఆరోగ్యాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. గాలి, ఆహారం, నీరు కలుషితం అవుతున్నాయి. ఇవి ప్రధానంగా ప్లాస్టిక్, కృత్రిమ ఎరువులు, రసాయనాలు మూలంగా పంటలుపండే భూములు, ధాన్యం, వీటిని సేవిస్తున్న ప్రజలు వివిధ రోగాలబారిన పడుతున్నారు. చికిత్సలు అందుకుంటున్న వారిలో తరతమ భేదాలున్నాయి. ప్లాస్టిక్ రేణువులు మనిషి ఊపిరితిత్తులలోకిచేరి అనేక రోగాలకు లోనవుతున్నారని తాజా పరిశోధనలు వెల్లడిరచాయి. చివరకు పైన ఏర్పడే వర్షపు మేఘంలో ప్లాస్టిక్ అతి సూక్ష్మమైన ప్లాస్టిక్ రేణువులుచేరి వర్షపునీరు రూపంలో భూమిపైకి చేరుతున్నాయి. సాధారణంగా వర్షపునీరు స్వచ్ఛంగా ఉంటుందని భావిస్తాము. ఇప్పుడు మనం పీల్చే గాలిలో 96శాతం మంది కలుషిత గాలిని పీలుస్తున్నామని ఐక్యరాజ్యసమితి, ఆరోగ్య సంస్థ పరిధిలో పనిచేసే శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఆరోగ్యరంగం మెరుగుపడేందుకు పాలకులు, ప్రజలు రెండు విభాగాలపై శ్రద్ధ వహించి కలుషితంచేసే వీలైనన్ని వస్తు ఉత్పత్తులను నిషేధించాలి. ఇలాంటి అనేక అంశాలను చర్చించి నిర్ణయాలు తీసుకుని అమలు చేయడానికి ప్రపంచస్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సు బెర్లిన్‌లో అక్టోబరు 1517 తేదీలలో జరిగింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ డ్కెరెక్టరు జనరల్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రపంచ మెడికల్ సంస్థ, ప్రపంచ బ్యాంకు, తదితర అనేక సంస్థలు ఆరోగ్యానికి సంబంధించిన సంస్థల వ్యవస్థాపకులు, నిపుణులు పాల్గొన్నారు. 2009 నుంచి ప్రతి ఏటా ఇలాంటి సదస్సులు జరుగుతూనే ఉన్నాయి. ఇవిగాక, ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా 15-16 రోజులపాటు కాలుష్యం నిర్మూలనపై సదస్సు జరిగి నిర్ణయాలు చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య కార్యాచరణ అంశాన్ని తీసుకొని చర్చించి తీర్మానాలు చేశారు. కాలుష్యం తిరిగి బాగుచేయలేనంతగా పెరిగిందని, నిర్ధారించిన శాస్త్రవేత్తలు ఇప్పటికైనా పాలకులు, ప్రజలు అప్రమత్తం కావాలని హెచ్చరిం చారు. ఒకరోజు ప్రధానమంత్రి నుంచి దేశమంతటా మంత్రులు, చట్టసభల సభ్యులు చీపురు పట్టుకొని రోడ్లపైన చెత్తను ఒకచోటికి ఊడ్చినందువల్ల 'స్వచ్ఛ భారత్' సాధ్యంకాదు. ఒకవైపు కాలుష్యం పెరగడానికి చర్యలు తీసుకుంటూ మరోవైపు 'స్వచ్ఛ భారత్' దినోత్సవాలు జరిపి కోట్లు ఖర్చుచేస్తే ప్రజలకు భారం అవుతుందేగానీ ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఊడ్చిన వాళ్ల ఫొటోలను పత్రికల్లో ప్రచురించి పాలకుల కనుసన్నల్లో ఉంటూ స్వీయ ప్రయోజనాలు పొందుతారు. ప్రజలను మాయచేసేందుకు పాలకులు ఎల్లవేళలా ప్రయత్నిస్తూనే ఉంటారు. బెర్లిన్ సదస్సు మానవకేంద్రంగా వైద్యచికిత్స అందించడం, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో ఆరోగ్యచికిత్సకు ఆర్థిక వనరులను సమకూర్చే విధానల రూపకల్పనపై చర్చించి తీర్మానించారు. ఇప్పటికే ప్రభుత్వరంగాన్ని నీరుగార్చి, ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాలు ఇలాంటి తీర్మానాలుచేసి ప్రజలను మభ్యపెడుతున్నారు. వైద్య చికిత్స అందించడంలో సమత్వం పాటించడం, డిజిటల్ ఆరోగ్యభద్రత కార్యక్రమాలు అమలుపై తీర్మానంచేసినా పెద్ద ఫలితం ఉండదు. డిజిటల్ పరిజ్ఞానం ఎంతమందికి ఉంది. దీన్ని ఉపయోగించుకుంటున్న వారు చాలా తక్కువమంది. ముందుగా కాలుష్యం తగ్గాలి. అందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వాలు తీసుకోవాలి. అదే సమయంలో ప్రజలు అప్రమత్తమై పాలకులు ప్రకటించే కార్యక్రమాలను అమలుచేసి తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలి. నేడు అత్యంత కీలక సమస్య కాలుష్యం నిర్మూలనే.

# మార్చిలో ఏపీ ఎన్నికల నోటిఫికేషన్



అమరావతి: రాష్ట్రంలో సాధారణ ఎన్నికల నిర్వహణకు మార్చిలో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా తెలిపారు. సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాజా జాబితా ప్రకారం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,02,21,450. వచ్చే ఏడాది జనవరి 1 నాటికి పూర్తి స్థాయి జాబితా ప్రకటించే క్రమంలో భాగంగా ఎన్నికల సంఘం కొత్త ఓటర్లను చేర్చుకోవడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, ఒక నియోజకవర్గం నుంచి మరోచోటకు బదిలీ వంటి ప్రక్రియ చేపట్టింది. దీనికి సంబంధించి ముసాయిదా జాబితాను మీనా విడుదల చేశారు. 'ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లోనూ ముసాయిదా అందుబాటులో ఉంచాం. డిసెంబరు 9 వరకు ఎవరైనా తమ అభ్యంతరాలు తెలియజేయవచ్చు. డిసెంబరు 26 లోగా వాటిని పరిష్కరిస్తాం. ఆ తర్వాత తుది ఓటర్ల జాబితాను 2024 జనవరి 5న ప్రకటిస్తాం' అని తెలిపారు.

**భెల్ నుంచి ఈవీఎంలు**

భెల్ కంపెనీకి చెందిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) వచ్చాయి. వాటి పనితీరుపై తొలిదశలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలిస్తాం.

**10 లక్షల బోగస్ ఓట్లను తొలగించాం**

ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలు కొన్ని అభ్యంతరాలు తెలిపాయి. మొత్తం 6 అంశాల ఆధారంగా పరిశీలిస్తున్నాం. దీనికి సంబంధించి సాఫ్ట్‌వేర్ అందుబాటులో ఉంది. సుమారు 10 లక్షల బోగస్ ఓట్లను గుర్తించి తొలగించాం. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.

తెలంగాణలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు తర్వాత మళ్లీ ఏపీలో కూడా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉందని పార్టీలు మా దృష్టికి తెచ్చాయి. కానీ అక్కడి నుంచి ఓటు హక్కు బదిలీ చేసుకుంటే ఇవ్వాల్సిందే. రెండు రాష్ట్రాలో ఓటు హక్కు ఉన్న విషయాన్ని గుర్తించే సాఫ్ట్‌వేర్ మన దగ్గర లేదు. మన రాష్ట్రంలో ఉన్నవాటిని గుర్తించే సాఫ్ట్‌వేర్ మాత్రమే ఉంది.

**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**

ఓటర్ల జాబితా సవరణల విషయంలో ఎవరైనా అక్రమాలకు ప్రయత్నించినట్లు మా దృష్టికి వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. పర్చూరు నియోజకవర్గం పరిధిలో ఓటర్ల జాబితా తయారీలో పోలీసు సిబ్బంది జోక్యం చేసుకున్నట్లు ఆరోపణలు రావడంతో చర్యలకు ఆదేశించాం. ఎన్నికల సంఘానికి ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు అందినా కచ్చితంగా స్పందిస్తాం. ఆయన తెలిపిన మరికొన్ని వివరాలివి..

**పోలింగు కేంద్రాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు..**

ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, తప్పులు సరిదిద్దుకునేందుకు డిసెంబరు 9 వరకు అవకాశం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఇందుకు రెండుసార్లు ప్రత్యేక కార్యక్రమం ఉంటుంది. నవంబరు 4, 5, డిసెంబరు 2, 3 తేదీల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తాం. అక్కడకు వెళ్లి జాబితాలో అభ్యంతరాలు, తప్పుల సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**కొత్త ఓటర్లు నమోదు కావచ్చు**

2023 జనవరి 1 నాటికి 18 ఏళ్ల వయసు నిండిన వారెవరైనా ఓటరుగా నమోదయ్యేందుకు గతంలో దరఖాస్తు చేసుకోపోతే డిసెంబరు 9 వరకు దరఖాస్తు చేసుకునే వీలుంది. ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. 2024 ఏప్రిల్ 1 లేదా జులై 1 లేదా అక్టోబరు 1 నాటికి 18 ఏళ్లు నిండేవారెవరైనా కూడా ముందస్తు దరఖాస్తు చేసుకోవచ్చు.

**1,533 ఓట్ల తొలగింపులోనే లోపాలు**

'ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా సమగ్ర పరిశీలన జరిపాం' అని ముకేష్‌కుమార్ మీనా ప్రకటించారు. మొత్తం 21,18,940 ఓట్లు తొలగించగా.. కేవలం 1,533 ఓట్ల తొలగింపు విషయంలోనే లోపాలు చోటు చేసుకున్నట్లుగా జిల్లా పాలనాధి కారులు తెలియజేశారని పేర్కొన్నారు.

సున్నా ఇంటి నంబర్లతో 2,51,767 మంది ఓటర్లు ఉండగా ఇంటింటి సర్వే తర్వాత ఆ సంఖ్య 66,740 ఓట్లకు తగ్గింది. ఒక్కో ఇంట్లో పది మంది కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న ఇళ్లు 1,57,939 ఉన్నాయి. సర్వే తర్వాత ఆ సంఖ్య 71,581కు తగ్గింది.

తప్పుడు అభ్యంతరాలు, తప్పుడు దరఖాస్తులు సమర్పించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తాం. మార్గదర్శకాలు పాటించని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల జాబితా తయారీ అంశంలో జోక్యం చేసుకునే పోలీసుల పైనా చర్యలు తీసుకుంటాం. పోలింగ్ కేంద్రం అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులపై కూడా చర్యలు తీసుకుంటాం.

**పెరిగిన ఓటర్లు 2,36,586 మంది**

2024 ముసాయిదా ఓటర్ల జాబితా నాటికి పెరిగిన ఓటర్లు: 2,36,586

ప్రతి 1000 మంది పురుషులకు మహిళా ఓటర్లు: 1,031

2023 ఓటర్ల జాబితా నుంచి 2024 ముసాయిదా జాబితా మధ్య కొత్తగా చేరిన ఓటర్లు: 15,84,789

ఇందులో వేరే చోటనుంచి తరలివచ్చిన వారు: 5,47,019, ఇతరత్రా నమోదు: 6,54,073

**అత్యధికం.. అత్యల్పం**

అత్యధికంగా అనంతపురం జిల్లాలో 19,79,775 మంది ఓటర్లు

అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 7,40,857 మంది ఓటర్లు

**తొలగింపు లెక్కలివి..**

2023 ఓటర్లజాబితా తొలగించిన ఓట్లు: 13,48,203

ఇందులో మరణించిన వారు: 6,88,393

వేరే చోటకు తరలివెళ్లిన వారు: 5,78,625

రెండుచోట్ల ఓటు ఉండటంవల్ల తొలగింపు: 81,185.

# అంబేరుపురంలో ధర్మశ్రీ ఇష్టాగోష్ఠి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం అంబేరుపురం గ్రామంలో శనివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ స్థానిక కార్యకర్తలతో ఇష్టాగోష్ఠి సమావేశం నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం వార్డుల్లో నెలకొన్న సమస్యలు, చేపడుతున్న పనులు తెలుసుకునేందుకు మార్నింగ్ వాక్ పేరుతో ఇష్ట గోష్టి సమావేశాలు నిర్వహించి సమస్యలపై చర్చిస్తున్నారు. వార్డుల్లో కొత్తగా వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే చెప్పారు.

# మావుళ్ళమ్మ మండలదీక్షధారణ ప్రారంభం

## 90 మంది భక్తులతో దీక్షాధారణ
## 27న అర్ధమండలి దీక్ష, 7న దీక్ష విరమణ



**భీమవరం, (ఆర్ఎన్ఐ):** భీమవరంలో వెంచేసియున్నా శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి మండల దీక్షధారణ నేడు శనివారం పౌర్ణమి సందర్భంగా సంప్రదాయబద్ధంగా ప్రారంభమైయింది. ఉదయం 5.15 నిమిషాలకు 90 మంది భక్తులు అమ్మవారి మాలధారణ ధరించారు. ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులను మాలధారణ చేశారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి యెర్రంశెట్టి భద్రాజీ మాట్లాడుతూ 41 రోజులపాటు మండల ధారణ జరుగుతుందని తెలిపారు. నవంబర్ 17న అర్ధమండలి దీక్ష, 27న పాదమండల దీక్ష, డిసెంబర్ 7న దీక్ష విరమణ, మహా పూర్ణాహుతి జరుగుతుందని తెలిపారు. ప్రతి ఏడాది ఆశ్వయుజ పౌర్ణమి నుంచి ఈ మాలధారణ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, సభ్యులు మావూరి సుందరరావు, ముత్యాలరావు, చెల్లంకి గిరి, రామాయణం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బదులు నన్ను జైలులో పెట్టాలి



**ఏలూరు, (విశాఖ సమాచారమ్):** టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బదులు తనను రాజమండ్రి సెంట్రల్ జైలులో పెట్టాలని ఆ పార్టీ సీనియర్ నేత మాగంటి బాబు అన్నారు. శనివారం నాడు నూజివీడులో "బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ" కార్యక్రమంలో భాగంగా టీడీపీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..."నాకు రాత్రి నిద్రిస్తుండగా కలలో స్వర్గీయ రాజశేఖరరెడ్డి ప్రత్యక్షమయ్యి కొడుకు జగన్మోహన్‌రెడ్డి ప్రవర్తనపై తీవ్రంగా బాధ పడ్డాడు. తండ్రి ఎన్టీఆర్ ముఖ్యమంత్రి సమయంలోనూ, భర్త ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలోనూ ఏనాడూ ఇంటి గుమ్మం దాటకుండా సేవా కార్యక్రమాలకే పరిమితమైన నారా భువనేశ్వరి నేడు నిజం గెలవాలి అంటూ ప్రజల్లోకి వచ్చారు. నారా భువనేశ్వరికి ప్రతి ఒక్కరూ తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. వయస్సు రీత్యా అనారోగ్య సమస్యలను పరిగణనలోకి తీసుకుని చంద్రబాబు నాయుడుకు బదులు తనను జైల్లో పెట్టాలని జగన్‌ను కోరుతున్నాను. రాత్రి నిద్రలో రాజశేఖరరెడ్డి కలలో కనిపించి, తండ్రి వయస్సులో ఉన్న చంద్రబాబు నాయుడుపై తన కొడుకు ప్రవర్తిస్తున్న తీరును తప్పు అని చెప్పి మంచి చెడులు సూచించాలని తనను కోరారు" అని మాగంటి బాబు ఎద్దేవ చేశారు.

# వాల్మీకి మహర్షి మహాజ్ఞాని తాత్వికుడు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రామాయణ కావ్యాన్ని రచించి మనకు అందించిన వాల్మీకి మహర్షి మహాజ్ఞాని, గొప్ప తాత్వికుడని కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అన్నారు. కలెక్టరు కార్యాలయంలో శనివారం నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలో కలెక్టర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామాయణం ద్వారా కుటుంబ వ్యవస్థ గొప్పదనం. అన్నదమ్ముల అనుబంధం, సమున్నతమైన గృహిణి వ్యక్తిత్వం వంటి అనేక అంశాలను ఉద్బోధించారన్నారు. అవి నేటికీ సమాజానికి మార్గదర్శకాలన్నారు. వాల్మీకి బోయలను గుర్తిస్తూ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, వారికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తోందని చెప్పారు. వాల్మీకి బోయలకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావా లన్నారు. జడ్పీ వైస్ చైర్ పర్సన్ వరాహ సత్యవతి మాట్లాడుతూ వాల్మీకి బోయవాడైనప్పటికీ మానవాలికి అనుసరణీయమైన మంచి సంస్కారవంతమైన రామాయణ గ్రంథాన్ని రచించి అందించారని చెప్పారు. బీసీ సంక్షేమ అధికారి కె. రాజేశ్వరి మాట్లాడుతూ వాల్మీకి జయంతిని ప్రభుత్వం 2017 నుంచి తిథి ప్రకారం ఆశ్వయుజ పున్నమి నాడు జరుపుతోందని చెప్పారు. వాల్మీకి కులస్తులను బీసీ-ఏ గా ప్రభుత్వం గుర్తించి, అనేక సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. బోయవాడిగా జీవితం గడుపుతున్న వాల్మీకి మహర్షి అయ్యారని, జీవహింస మానాలని సాత్వికా హారం తీసుకోవాలని తన బోధనల్లో తెలి పారని చెప్పారు. ఏబీసీడబ్ల్యూవోలు కె.సురేష్ కుమార్, జి. నాగేశ్వరరావు, జ ఏ.ఎన్.ఎన్.మూర్తి, వాల్మీకి బోయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల స్మృత్యర్థం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు-2023 కార్యక్రమాల్లో భాగంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం భవనంలో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి జిల్లా ఎస్పీ కె.వి.మురళి కృష్ణ, ముఖ్య అతిధిగా హాజరై, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ - శాంతి భద్రతల పరిరక్షణకు అంతర్గత భద్రతకు పోలీసుశాఖ శక్తి వంచన లేకుండా పని చేస్తూ అమరులైన పోలీసు సిబ్బందిస్మృత్యర్థం రక్త దానం శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అత్యవసర సమయాలలో రక్తం లభించక పోవటం వలన ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రజలు ఎటువంటి అపోహలకు తావులేకుండా ఆరోగ్యవంతులైన వ్యక్తులు సంవత్సరం కాలంలో 4 సార్లు దానం చేయవచ్చన్నారు. రక్తదానం చేయడం వలన గుండె పోటు, క్యాన్సర్ తదితర వాటి నుండి రక్షణ లభిస్తుందన్నారు.ఈ రక్తదాన శిబిరంలో పోలీసులు , ప్రజలు 51 యూనిట్స్ రక్తాన్ని దానం చేశారు. ఎన్.టీ.ఆర్ వైద్యాలయం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్ ప్రేమ్ వారి సిబ్బంది పాల్గొని, వారి సేవలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ , నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఏ.ఆర్ డిఎస్పీ పి.నాగేశ్వరరావు, డి.సి.ఆర్.బి ఇనస్పెక్టర్ లక్ష్మణా మూర్తి, పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు, బుచ్చయ్య పేట పి.ఎస్ ఇంచార్జి ఇనస్పెక్టర్ కుమార స్వామి, అనకాపల్లి టౌన్ ఎస్సై సత్యనారాయణ, రావికాంతం ఎస్సై ఉమామహేశ్వర రావు ఇతర అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.విజయ భాస్కర్, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్., అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీ వి.సుబ్బరాజు, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీ పి.నాగేశ్వరరావు, డి.ఎం %ఞ% హెచ్.ఓ డాక్టర్ హేమంత్, బ్లడ్ డొనేషన్ క్యాంప్ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ బాలాజీ, అనకాపల్లి టౌన్ ఎస్సై లు సత్యనారాయణ మరియు సింహాచలం, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొని స్వచ్ఛందంగా రక్త దానం చేశారు.

# విశాఖలో ది సముద్ర ఆర్టిస్ట్ క్యాంప్ ప్రారంభం



నీటి సంరక్షణ, సుస్థిరత యొక్క ప్రాముఖ్యతను సూచించే నీటిపారుదల మురుగునీటిపారుదలపై ఇంటర్నేషనల్ కాంగ్రెస్ యొక్క 25వ ఎడిషన్ ను వేడుక చేసుకోవడం లక్ష్యంగా పెట్టుకుందని విశ్వసముద్ర గ్రూప్ మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్ ప్రెసిడెంట్ కరణ్ మేడప్ప తెలిపారు.

శనివారం నోవాటెల్ హోటల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రముఖ శాస్త్ర సాంకేతిక అంతర్జాతీయ లాభాపెక్ష లేని సంస్థ అయిన ది ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రెనేజీ ఐ సి ఐ డి ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని వివరించారు.

అక్టోబర్ 28 నుండి నవంబర్ రెండు వరకు సుమారు వారం రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో వైజాగ్ కు చెందిన ఐదుగురు అసాధారణ స్థానిక కళాకారులతో సహా భారతదేశం నుంచి 20 మంది ప్రసిద్ధ కళాకారులు ఈ కార్యక్రమంలో భాగంగా ఒకచోట చేరారని చెప్పారు. ఈ కళాకారులు వైజాగ్ తీరానికి ప్రత్యేకమైన వాటర్ నేపథ్యం చుట్టూ అకట్టుకునే ఎగ్జిబిషన్ అలరించే పనిని రూపొందించడానికి వారు పేరణ పొందడంతో పాటుగా కలిసి పని చేయనున్నారని వెల్లడించారు.

ఈ ప్రాంతం యొక్క గొప్ప కళాత్మక సాంస్కృత సంప్రదాయాలను అత్యంత అందంగా చేస్తూ క్యాంప్ యొక్క నేపథ్యమని, వైజాగ్ అందాన్ని గుర్తించడం దీని లక్ష్యమని చెప్పారు. నవంబర్ 3న వైజాగ్ లో జరగనున్న మీటింగులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హాజరుకానున్నరని చెప్పారు. సెహార్ వ్యవస్థాపకులు సంజీవ్ భార్గవ మాట్లాడుతూ

సెహార్ ప్రాజెక్టుల యొక్క ప్రధాన కార్యక్రమాలలో ఒకటిగా కళాకారుల శిబిరాలు నిలుస్తాయని పేర్కొన్నారు.

వైజాగ్ లో ఈ సముద్ర ఆర్టిస్ట్ శిబిరాన్ని నిర్వహించి తీర్చిదిద్దడం పట్ల సంతోషంగా ఉందన్నారు.

విజువల్ ఆర్ట్ ద్వారా శక్తివంతమైన సందేశాన్ని అందించడానికి ఇది ఒక వేడుకని అందిస్తుందని వెల్లడించారు.

విశాఖ నుంచి వి. రమేష్, ఉమా వేగేసిన,ఏ .రాజా రమేష్, మృదుల కునాధరాజు, జోత్స్న మండపాక తో పాటు పలువురు ఇతర ప్రాంతాలకు చెందినవారు కూడా ఈ కార్యక్రమానికి ఎంపికైనట్లు పేర్కొన్నారు.

# పురందేశ్వరిపై విజయసాయి మండిపాటు

## స్వార్ధ రాజకీయాలే ఆమె అజెండా అంటూ విమర్శ



**అమరావతి :** ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిపై మండిపడ్డారు వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి. శనివారం ఆయన బాపట్లలో మీడియాతో మాట్లాడుతూ.. పురందేశ్వరిది నిలకడలేని రాజకీయమని విజయసాయిరెడ్డి దుయ్యబట్టారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆమెకు ఓ నియోజకవర్గం లేదని.. స్వార్ధ, కుటుంబ, సొంత అజెండాతోనే ఆమె రాజకీయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పురందేశ్వరికి తెలిసింది ఆమె సామాజిక వర్గం గురించి మాత్రమేనని.. ఆరోపణలు చేసే ముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించాలని విజయసాయిరెడ్డి హితవు పలికారు. పురందేశ్వరి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమాత్రం సంబంధంలేని ఇద్దరు వ్యక్తులపై ఆరోపణలు చేయడం తగదని విజయసాయిరెడ్డి దుయ్యబట్టారు. లిక్కర్ విషయంలో తనపై , మిథున్ రెడ్డిపై ఆమె విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీపీ పెత్తందారుల పార్టీ కాదు.. పేదల, బలహీన పార్టీ అని తెలిపారు. చంద్రబాబు తన హయాంలో ప్రజలకు ఏం చేశారని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబుకు తెలిసింది మోసం, దగా మాత్రమేనని.. ఆయన వలన అభివృద్ధి చెందిన చంద్రబాబు వర్గీయులేనని విజయసాయి ఆరోపించారు. చంద్రబాబు పట్ల ప్రజలు సానుభూతి చూపించడం లేదని.. జాతీయ నాయకులు కూడా ఆయనకు సపోర్ట్ చేయడం లేదని దుయ్యబట్టారు. చంద్రబాబు పాపం పండింది కనుకే జైల్లో వున్నారని.. పక్కా ఆధారాలతోనే ఆయన అరెస్ట్ అయ్యారని విజయసాయిరెడ్డి తెలిపారు. లోకేష్‌కు నాయకత్వ లక్షణాలు లేవని.. చంద్రబాబులా లోకేష్ కూడా వ్యవస్థలను మేనేజ్ చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. మంత్రి వర్గం కూర్పులోనూ సామాజిక న్యాయం చేశామని విజయసాయిరెడ్డి తెలిపారు.

# నవంబర్ 2 నుంచి విశాఖలో జలవనరుల సంరక్షణపై అంతర్జాతీయ సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జలవనరుల సంరక్షణపై నవంబరు 2 నుంచి 8వ తేది వరకు జిల్లాలో అంతర్జాతీయ సదస్సు జరగనుందని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ తెలిపారు.

శనివారం కలక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ సదస్సుకు సంబంధించి సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ వేదికగా నవంబరు 2 నుంచి 8వ తేదీ వరకు జరగబోయే జలవనరుల సంరక్షణపై అంతర్జాతీయ సదస్సును ప్రణాళికాబద్ధంగా సమన్వయంతో ముందుకెళ్ళి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సదస్సు విజయవంతానికి అనుసరించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన చర్యలపై ఆయన మార్గనిర్దేశం చేశారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిధులకు, ఐసిఐడీ, సిడబ్ల్యూసీ ఉన్నతాధికారులకు లైజన్ అధికారులు సమన్వయ వారధులుగా పనిచేయాలని సూచనలు జారీ చేసారు. రైల్వే స్టేషన్, ఎయిర్పోర్టు లలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతినిధులు నగరంలో ఉన్న సమయంలో అరకు, తాటిపూడి రిజర్వాయర్ వంటి పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారన్నారు. లైజన్ అధికారులు తాము సేవలు అందించే ప్రతినిధులు జిల్లాలో సందర్శించినప్పుడు వారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలకాలని, వాహనం, బస, ఆహార ఏర్పాట్లు, తదితర ఆతిధ్య సేవలను లోపరహితంగా ఉండాలని కోరారు. అధికారులందరూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, కలక్టరేట్ పరిపాలనాధికారి ఈశ్వరరావు , ఇరిగేషన్ ఎస్ఇ సూర్య కుమార్, టూరిజం రీజనల్ డైరక్టర్ శ్రీనివాస పాణి, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి ప్రభుత్వంలో దిగజారుస్తున్న విద్య వ్యవస్థ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను సర్వ నాశనం చేస్తోందని విద్యార్థులకు ఉపాధ్యాయులకు చుక్కలు చూపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసిపి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం నిబంధనలను పాటిస్తూ ఎయిడెడ్ పాఠశాలను రద్దుచేసి ప్రాథమిక పాఠశాలల లో విద్యార్థులను ఉన్నత పాఠశాలలో విలీనం చేస్తూ మూడు కిలోమీటర్ల దూరము ఉండడంవల్ల రాష్ట్రవ్యాప్తంగా ఏడు లక్షల మంది విద్యార్థి విద్యార్థినులు ప్రైవేటు పాఠశాలలకు తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తు ఆలోచించి ప్రైవేటు పాఠశాలలో జాయిన్ చేశారని, జగన్ తీసుకున్న నిర్ణయం వల్ల డ్రాప్స్ అవుట్స్ పెరిగిపోయాయని వెంకటరావు తెలిపారు. జగన్ రెడ్డి,విద్యాశాఖ కలిపి విద్యార్థులపై రకరకాల సిలబస్ లు ప్రవేశపెట్టి విద్యావ్యవస్థను అల్లకల్లోలం చేస్తున్నారని, విద్యార్థులకు మేలు చేస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకుంటూ ఇంగ్లీష్ భాష పై మొక్కువుతో సీబీఎస్ఈ, ఐబి, టోఫెల్, బైజుస్, జర్మన్, స్పానిష్ ఇవి అన్ని కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఒక శాస్త్రీయత లేకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న సిలబస్, కొత్త వాటిని ఎక్కడైనా ప్రయగాత్మక%శీ%గా అమలు చేస్తున్నారా, అక్కడ వచ్చే ఫలితాలను చూసి నిర్ణయం తీసుకుంటారని, విద్యాశాఖలో ఏమి ఉండవని, రాష్ట్రంలో ఆంగ్లం మాధ్యమంలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో 24.3 శాతం మంది క్యాట్, రెడ్, సన్, న్యూ,ఫ్యాన్, బస్సు, లాంటి పదాలనూ చదవలేక పోతున్నారని అస్సర్ సర్వే బహిర్గతం చేసిందని, కానీ ప్రభుత్వం రోజుకో భాష, సిలబస్,అంటూ అందరినీ అయోమయానికి గురి చేసిందని వెంకటరావు ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ప్రభుత్వ బడుల్లో ఒక ఏడాది రాష్ట్ర సిలబస్ అమలు చేస్తే, తరువాత ఏడాది సీబీఎస్ఈ గొప్పదంటూ దాన్ని తీసుకొచ్చారని, ఇప్పుడు ఇంటర్నేషనల్ బాకలారియేట్ ( ఐబీ ) సిలబస్ అమలు చేస్తామంటున్నారని, మరోవైపు కొత్త భాషలు ప్రభుత్వ బడుల్లో స్పానిష్ జర్మనీ భాషలు నేర్పిస్తామంటూ విద్య శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ప్రకటన చేశారని, ఎక్కడైనా ఒక యాడాదిలో ఎన్ని భాషలు,ఇన్ని రకాల సిలబస్ లు అమలు చేస్తారా అని ప్రభుత్వాన్ని వెంకటరావు ప్రశ్నించారు. ఉపాధ్యాయులకు శిక్షణ లేకుండా టోఫెల్ అమలు చేస్తామని హడావిడి చర్యలు ప్రభుత్వం కోరుకుంటున్నాని మూడు రోజుల్లో టోఫెల్ శిక్షణ ఇప్పిస్తామని జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటన చేస్తుందని శిక్షణ పొందిన టీచర్లు



మళ్లీ వచ్చి విద్యార్థులకు బోధించాలని ముందు వారికి దానిపై అవగాహన వస్తేనే తప్ప పిల్లలకు పాఠాలు చెప్పలేరని అలాంటి టోఫెల్ ను ఏదో మాట వరసకు శిక్షణ అన్నట్లుగా ప్రభుత్వం గొప్పలకు పోతుందని ఇది సక్రమంగా అమలు అవుతుందా లేదా అన్నది సందేహాలు తల్లిదండ్రులు వ్యక్తపరుస్తున్నారని వెంకటరావు తెలిపారు. ఏది ఏమైనా విద్యా వ్యవస్థను నూతన విద్యా విధానం పేరుతో రకరకాలుగా విద్యార్థులను, ఉపాధ్యాయులను వేధిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని వెంకటరావు ప్రభుత్వంపై మండిపడ్డారు.

# శ్రీ గౌరీ పరమేశ్వరి ఆలయంలో ఘనంగా ఊంజల సేవ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెంశ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల శుక్రవారం185వ ఊంజల్ సేవ కార్యక్రమం ఘనంగా జరిగింది ఆమె ప్రధాన అర్చకులు అంపోలు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగినఈ ఉంజల్ సేవ కొణతాల ఈశ్వరరావు పుష్పలత దంపతులు కుటుంబసభ్యులు వహించారు. శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వరి అమృత వర్షిని పెంతకం శెట్టి సుజాత పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం,

## విజయనగరం.

**శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవములలో ముఖ్యమైన పర్వదినములు**

| | |
|---|---|
| తే. 30-10-2023 ది. | తొలేళ్ల ఉత్సవము |
| తే. 31-10-2023 ది. | సిరిమాను ఉత్సవము |
| తే. 07-11-2023 ది. | తెప్పోత్సవము |
| తే. 14-11-2023 ది. | ఉయ్యాల కంబాల ఉత్సవము |
| తే. 15-11-2023 ది. | చండీ హోమం, పూర్ణాహుతి దీక్ష విరమణ (వనం గుడి వద్ద) |



**శ్రీ పైడితల్లి అమ్మవారి నిత్య అన్నదాన పథకం**

| | |
|---|---|
| 1. రూ. 5,116/-లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం.లో ఒకరోజున | 25 మందికి అన్నదానం |
| 2. రూ. 5,116/-లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం.లో ఒకరోజున | 10 మందికి అన్నదానం |
| 3. రూ. 1,116/- సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం.లో ఒకరోజున | 5 మందికి అన్నదానం |
| 4. రూ. 200/-లు చెల్లించినవారములో ఒకరోజు | 10 మందికి అన్నదానం |
| 5. రూ. 100/-లు చెల్లించినవారములో ఒకరోజు | 5 మందికి అన్నదానం |

విరాళములు స్వయముగా గానీ, మనియార్డరు బ్యాంకు డి.డి. ద్వారా శ్రీ కార్యనిర్వహణాధికారి, శ్రీ పైడిపల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం వారి పేరున గాని, ఆన్లైన్ (కేనరా బ్యాంకు అకౌంట్ నెం. 35812200022986 IFSC CODE CNRB 0013581) ద్వారా కానీ చెల్లించి రశీదు పొందవచ్చును.

గమనిక - రూ.5,116/-లు లేదా అంత కంటే ఎక్కువ విరాళము చెల్లించినవారికి 10 సంవత్సరముల వరకు మాత్రమే అన్నదానం ఇంటిమేషన్లు పంపబడును.

గమనిక: ఆన్‌లైన్ ద్వారా పై పూజలు చేయించుకొనుటకు గాను భక్తులు aptemples.ap.gov.in అను వెబ్ సైట్ ద్వారా గానీ లేదా HDFC A/c No. 50100431529656 IFSC Code: HDFC0000744కు పై రుసుములను చెల్లించి శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరడమైనది.

ఈ-హుండీ చెల్లింపు కొరకు:- ap temples.ap.gov.in అను వెబ్సైట్ ద్వారా గానీ లేదా Union Bank A/c No. 060910100027235 IFSC Code: UBIN0806099కు చెల్లించవలసినదిగా కోరడమైనది.

ఈ-డొనేషన్ చెల్లింపు కొరకు:- aptemples.ap.gov.in అను వెబ్సైట్ ద్వారా గానీ లేదా HDFC A/c No.50100431529656 IFSC Code: HDFC0000744కు చెల్లించవలసినదిగా కోరడమైనది.

**గౌ.శ్రీ పి.అశోక్ గజపతిరాజు గారు,**
**ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్-ఛైర్మన్**
**మరియు ధర్మకర్తల మండలి సభ్యులు.**
**మరియు ప్రత్యేక ఆహ్వానితులు**

**సహాయ కమిషనరు మరియు**
**కార్యనిర్వహణాధికారిణి.**







## ఏపీ ప్రభుత్వం కేంద్రం చేతిలో కీలుబొమ్మలా తయారయ్యింది

**ఢిల్లీ :** ఏపీ ప్రభుత్వం కేంద్రం చేతిలో కీలుబొమ్మలా తయారయ్యిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. శనివారం సీపీఎం ఢిల్లీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ''అక్టోబర్ 30 తేదీ నుంచి ఏపీలో సీపీఎం ప్రజా రక్షణ భేరి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది. ఈ యాత్రలో సీపీఎం రాజకీయ విధానాన్ని ప్రజలకు చెప్పడం, ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అంశాలను ప్రజలకు చెప్పే కార్యాచరణతో ప్రజా రక్షణ భేరి కార్యచరణ ఉంటుంది. కర్నూలు జిల్లా ఆదోని, శ్రీకాకుళం జిల్లా ముందస, పార్వతీపురం జిల్లా సీతం పేట నుంచి విజయవాడ వరకు బస్సు జాతాలు జరగనున్నాయి. నవంబర్ 15 తేదీ విజయవాడలో ప్రజా రక్షణ భేరి సభ నిర్వహిస్తాం. విజయవాడ సభకు సీతారాం ఏచూరి, రాఘవులు హాజరుకానున్నారు. వామపక్ష పార్టీలతో కలిసి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తాం. 10 సంవత్సరాల్లో కేంద్రం ఏపీకి సంబంధించిన ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదు. ప్రత్యేక హామీలు, విశాఖ, కడప ఉక్కు పరిశ్రమల అంశాలను కేంద్రం పట్టించుకోలేదు. ఏపీకి కేంద్రం తీరని అన్యాయం చేస్తుంది. కేంద్రం అన్యాయం చేస్తుంటే రాష్ట్రంలో రాజకీయపార్టీలు మాట్లాడకపోవడం దురదృష్టకరం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎందుకు ఎన్డీఏలో ఉన్నాడో చెప్పాలి. ఏపీకి ఏం చేసింది అని ఇంకా ఎన్డీఏలో పవన్ కళ్యాణ్ ఉంటున్నారు. బీజేపీ ఎన్డీఏను ఎందుకు పవన్ కళ్యాణ్ మోస్తున్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయని బీజేపీతో ఎందుకు చేతులు కలుపుతున్నారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపడతారా బీజేపీ ముందు మోకరిల్లుతారా తేల్చుకోవాలి. అవినీతిని నిర్మూలించాలన్న ఆలోచన చిత్తశుద్ధి కేంద్రానికి లేదు. చంద్రబాబు అక్రమ అరెస్టను ఖండించాం. కేంద్ర ప్రభుత్వం అరెస్ట్ విషయంలో నాటకం ఆడుతుంది. బీజేపీ వల్ల ప్రజాస్వామ్య హక్కులు హరించబడుతున్నాయి. బీజేపీని ఆదర్శంగా తీసుకుని వైసీపీ హక్కులను హరిస్తుంది. వైసీపీ సామాజిక న్యాయం పాటించడం లేదు. ఏపీలో దళితులపై దాడులు జరుగుతున్నాయి. సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు'' అని వి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.










VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676